Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 287 | హైదరాబాద్ | ఆదివారం 30 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కేంద్ర మంత్రిగా ఈటల!

## ఈసారి విస్తరణలో అవకాశం?

### పార్టీకి కొత్త ఊపు తీసుకువచ్చే వ్యూహం

### మహిళా కోటా అయితే డీకే అరుణకు..

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కేంద్ర మంత్రి పదవి వరించను నందనే ప్రచారం జోరందుకుంది. తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకోవాలనే సుదీర్ఘ లక్ష్యంతో ఉన్న బీజేపీ, రాష్ట్రానికి మరో కేంద్ర మంత్రి పదవిని కేటాయించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్‌కు అవకాశం కల్పిస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ప్రస్తుతం సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి కేబినెట్ మంత్రిగా ఉండగా, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయినప్పటికీ, సామాజిక సమీకరణలు క్షేత్రస్థాయి బలాన్ని పెంచుకునే దిశగా మరో సీనియర్ నేతకు అవకాశం ఇచ్చేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

**కాషాయానికి కొత్త ఊపు..**

కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణలోని బలమైన బీసీ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కేంద్ర మంత్రిపదవి లభిస్తే రాష్ట్రంలో పార్టీకి కొత్త ఊపు వస్తుందని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. అయితే, మహిళకు అవకాశం ఇవ్వాల్సి వస్తే మాజీ

- మిగతా 2వ పేజీలో





# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

## భూ సమస్యలకు పరిష్కారం

### మంత్రి పొంగులేటి

### సమస్యలకు పరిష్కారం పట్టాల పంపిణీ: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సూర్యాపేట, ఆగస్టు 29 (ప్రజాతీర్పు)

భూ భారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని వివాద రహిత భూమిలన్నింటినీ సర్వే చేసి పట్టాదారు పుస్తకాలు అందజేస్తామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నాటరు. శనివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలో నూతనకల్, మద్దిరాల మండలాలకు సంబంధించి 1921 మంది రైతులకు 2091 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌లతో కలిసి పం పిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా వివాద రహిత భూములన్నింటికి పాసు పుస్తకాలు ఇస్తామని

- మిగతా 2వ పేజీలో



# వరద బురదలో విల విల!

## నేపాల్‌లో 675 దాటిన మృతుల సంఖ్య 2,426 మంది జాడ గల్లంతు

- వరద 'సరస్సు'ఉప్పొంగుతుండటంతో పొంచి ఉన్న కొత్త ముప్పు
- సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని హెచ్చరిక
- విపత్కర పరిస్థితుల్లోనూ అలుపెరగక శ్రమిస్తున్న ఆర్మీ, పోలీసులు, వలంటీర్లు
- జలవిద్యుత్ కేంద్రం సొరంగం వద్ద కొనసాగుతున్న రెస్క్యూ
- భారత్‌చేస్తున్న సాయానికి కృతజ్ఞత తెలిపిన నేపాల్ అధ్యక్షుడు

-2లో

# కవిత టార్గెట్ హరీశ్‌రావేనా?



### అధికార పార్టీని వదిలి.. మాజీ మంత్రిపై విమర్శలు

### బీఆర్ఎస్ కేడర్‌ను దెబ్బతీయాలనే లక్ష్యమా?

### ఆయన బలం తగ్గితే.. తన బలం పెరుగుతుందనా..

### ఏ మాత్రం పట్టించుకోని మాజీ మంత్రి

ఏదైనా పార్టీ మనుగడ సాధించాలంటే అధికార పార్టీని టార్గెట్ చేయాలి. ఆ పార్టీలోని లొసుగులను, ప్రభుత్వ విధానాలను తూర్పారపట్టాలి. అప్పుడే జనంలో అంతోఇంతో చర్చ జరిగే అవకాశం ఉంటుంది.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

కానీ, బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ రక్షణ సేన అనే సరికొత్త వేదికను ఏర్పాటు చేసిన కవిత ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను ఒదిలేసి.. మాజీ మంత్రి హరీశ్‌రావును టార్గెట్ చేశారు. ప్రతిపక్షాలు, పొలిటికల్ శత్రువులపై చేసే విమర్శలకు భిన్నంగా.. హరీశ్‌రావును టార్గెట్ చేయడం.. ఆయన ఆ విమర్శలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**బీఆర్ఎస్‌కు రక్షణ కవచం..**

హరీశ్‌రావుపై కవిత చేస్తున్న ఆరోపణలు, విమర్శల వెనుక ఆమె రాజకీయ వ్యూహం దాగి ఉందని చెబుతున్నారు. వాస్తవానికి పదేళ్ల అధికారం తర్వాత బీఆర్ఎస్‌ను, ఆ పార్టీ కార్యకర్తల్లో మనో ధైర్యం నింపడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు ముందున్నారు. పార్టీ అధినేత కేసీఆర్ బయటికి రాకపోవడంతో పార్టీని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు తమ భుజాలపై మోస్తున్నారు. వారిద్దరే ఇప్పుడు పార్టీకి బలం. అయితే, బీఆర్ఎస్ గులాబీ శ్రేణుల్లోను, కేసీఆర్ కుటుంబంలోనూ హరీష్ రావుపై కోలుకోలేని స్థాయిలో అపనమ్మకాన్ని పెంచాలనే లక్ష్యంతో కవిత ఆరోపణలు చేస్తున్నారు. హరీష్‌ను పార్టీలో ఒంటరిని చేసి, ఆయన బీఆర్ఎస్ నుంచి దూరం చేసేలా వాతావరణం సృష్టించాలని అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ క్యాడర్, కేసీఆర్ ఆత్మీయుల దృష్టిలో హరీష్‌ను దూరం చేయడం, పార్టీపై ఆయన పట్టు లేకుండా చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ కేడర్‌పై గురి..**

కొత్తగా పార్టీ పెట్టిన కవితకు అనుకున్నంత బజ్ రాలేదు. ఈ నేపథ్యంలో తాను రాజకీయంగా పుట్టిన పార్టీలోని కేడర్‌ను తనవైపు తిప్పుకోవాలని భావిస్తున్నారు. ఇందుకు అడ్డుగా హరీశ్‌రావు కనిపిస్తున్నారు. కార్యకర్తలకు, నాయకులకు ఏ చిన్న కష్టం వచ్చినా

- మిగతా 2వ పేజీలో



# దివ్యాంగులపై దయచూపని కాంగ్రెస్ ప్రభుత్వం

## ఒక్కొక్కరికీ 66వేల పింఛన్ బాకీ

ఎల్.బి.నగర్, ఆగస్టు 29 (ప్రజాతీర్పు)

దివ్యాంగులపై దయచూపని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం వనస్థలిపురంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగుల శంఖారావం జరిగింది. ఇందులో హరీశ్‌రావు మాట్లాడుతూ... దివ్యాంగులైన ప్రతి ఒక్కరు వెయ్యేసి మందికి సోషల్ మీడియాలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను

- మిగతా 2వ పేజీలో



# 'శుద్ధి'పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

## బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

- ఖర్గేకు న్యాయం జరిగేంత వరకు పోరాడతాం
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం అంటరానితనం అమలు
- మీడియా సమావేశంలో రాహుల్

డెహ్రాడూన్, ఆగస్టు 29

'ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ నెల అన ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో పర్యటించారు. అక్కడి రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ఓ బహిరంగ సభకు హాజరయ్యారు. ఆయన పర్యటన తర్వాత కొందరు స్థానికులు మైదానం సమీపంలోని రామాలయాన్ని శుద్ధి చేశారు. ఖర్గే

- మిగతా 2వ పేజీలో



# కార్యాచరణను సిద్ధం చేసిన బీజేపీ

## 5, 6 తేదీల్లో ఇందిరా పార్క్ వద్ద 2 రోజుల దీక్ష

- 22-ఏ నిబంధనల ఉపసంహరించుకోవాలి
- 7న నిరుద్యోగ, విద్యార్థి సమస్యలపై బీజేవైఎం మహాధర్నా
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన

హైదరాబాద్, ఆగస్టు 29 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు భారతీయ జనతా పార్టీ భారీ కార్యాచరణ ను సిద్ధం చేసింది. భూభారతి పోర్టల్ లోపాలు, సెక్షన్ 22-ఏ కింద భూములను నిషేధిత జాబి తాలో చేర్చడం, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల వంటి కీలక ప్రజా సమస్యలపై

- మిగతా 2వ పేజీలో



-2లో

# ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం

## వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత

### గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి.. కమిటీతో భేటీలో సీఎం

### 250 గజాల నివాస స్థలం, ఇతర డిమాండ్లపై సానుకూలత


తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకోవడం ప్రభుత్వ బాధ్యతని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వారి గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లయిన 250 గజాల నివాస స్థలం, చేయూత పింఛను, ఆరోగ్య కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం, ఉద్యమంలో పాలుపంచుకున్న ఉద్యోగులకు గౌరవ గుర్తింపు తదితర అంశాలపై సీఎం సానుకూలత వ్యక్తంచేశారు.

# వరద బురదలో విల విల!

● రంగంలోకి విదేశీ సహాయక బృందాలు

● పొంచి ఉన్న కుండపోత వర్షాలు

**కఠ్మాండు, ఆగస్టు 29**



మెరుపులా వచ్చి పడిన వరద బురద విలయంలో పారిపోయేందుకు క్షణమైనా సమయంలేక జల సమాధి అయిన అభాగ్యుల సంఖ్య అమాంతం పెరిగింది. నేపాల్‌టిబెట్ సరిహద్దు మంచుకొండల నుంచి ముంచుకొచ్చిన జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య శనివారానికి ఏకంగా 675 దాటింది. 320 మంది విదేశీయులుసహా 2,426 మందికిపైగా జనం జాడ తెలీడంలేదని నేపాల్ ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో 183 మంది భారతీయులున్నారు. టిబెట్ వైపు ఏడుగురు చనిపోగా 554 మంది జాడ తెలీడంలేదని చైనా పేర్కొంది.

భోటె కోశీ నదీపరీవాహక ప్రాంతంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు, నదిలో అంతకంతకూ పెరుగుతున్న నీటి మట్టాలు మళ్లీ స్థానికులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. వర్షం, బురద, చీకటిని సైతం లెక్కచేయకుండా బాధితులను కాపాడాలనే ఏకైక సంకల్పంతో 15 వేల మందికిపైగా సైనికులు అవిశ్రాంతంగా అన్వేషణ, సహాయక చర్యలను కొనసాగిస్తుండటంతో వందలాది మందిని భవన శిథిలాలు, బురద మేటల నుంచి కాపాడగలిగారు. అడవుల్లో తలదాచుకున్న వారికి హెలికాప్టర్ల ద్వారా ఆహార పొట్లాలను అందించారు. కాపాడిన వాళ్లను హెలికాప్టర్లలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు టిబెట్‌లోని భోచెన్ నది, పురెపు నదుల సంగమం వద్ద ఏర్పడిన వరద సరస్సులో నీటిమట్టాలు ప్రమాదకరస్థాయిలో కొనసాగడంతో మరోమారు జలఖడ్గం దూసుకొచ్చే ప్రమాదం పొంచి ఉందన్న హెచ్చరికలతో దిగువ నేపాల్‌వాసుల్లో భయాందోళనలు మరింత పెరిగాయి. సరస్సులో నీటి రంగు మారుతోందని, ఈ లెక్కన ఏ క్షణంలోనైనా కట్ట తెంచుకుని భారీస్థాయిలో నీరు కిందకు ఉగ్రరూపంలో ప్రవహించవచ్చని నేపాల్ ప్రభుత్వాన్ని చైనా అప్రమత్తంచేసింది. సరస్సు కట్టుతెంచుకుంటే సెకన్‌కు 500 ఘనపు మీటర్ల నీరు మెరుపువేగంతో కిందకు దూసుకొచ్చి ప్రళయం సృష్టిస్తుందని అధికారులు హెచ్చరించారు. దిగువ ప్రాంతాల వాళ్లు తాత్కాలికంగా ఎగువ అడవిలోకి వెళ్లి తలదాచుకోవాలని సూచించారు. తమ వారిని కోల్పోయి ఇల్లు, వాహనాలు, సామగ్రి కొట్టుకుపోవడంతో పలువురు జీవచ్ఛవాలుగా మారిపోయిన హృదయవిదారక దృశ్యాలు పలు చోట్ల దర్శనమిచ్చాయి. వరద ప్రభావిత 8 జిల్లాల్లో ఇప్పటిదాకా 2,465 మందిని రక్షించారు. వీరిలో 113 మంది భారతీయులు సహా మొత్తంగా 163 మంది విదేశీయులు ఉన్నారు. టిబెట్‌లోని గ్యిరోంగ్ కౌంటీలో 1,000 మందిని కాపాడారు. 8జిల్లాల్లో ఇప్పటిదాకా 669 మృతదేహాలు లభ్యమయ్యాయి.

### రంగంలోకి భారత సొరంగ బృందం

రాసువాలోని త్రిశూలి 3ఏ జలవిద్యుత్ కేంద్రాన్ని బురదమట్టి సగానికిపైగా కప్పేయడంతో లోపల చిక్కుకున్న దాదాపు 100 మంది సిబ్బందిని కాపాడేందుకు, రంధ్రం పెట్టేందుకు డ్రిల్లింగ్ యంత్రాలతో భారతీయ నిపుణులు రంగంలోకి దూకారు. భారత్‌లో సొరంగ సంబంధ సమస్యల్ని పరిష్కరించే 14 మందితో కూడిన నిపుణుల బృందాన్ని రప్పించారు. ఉత్తరాఖండ్‌లో మూడేళ్ల క్రితం సిల్‌క్యారాబార్కోట్ సొరంగం కూలిన ఘటనలో 17 రోజుల తర్వాత 41 మంది సిబ్బందిని సురక్షితంగా కాపాడిన టన్నెల్ రెస్క్యూ, మెడికల్ టీమ్ శనివారం ఘటనాస్థలికి చేరుకుంది. అంతర్జాతీయ సొరంగ నిపుణుడు ఆర్నాల్డ్ డెక్స్‌తోనూ నేపాల్ అధికారులు రెస్క్యూ ఆపరేషన్‌పై సమీక్షా సమావేశం జరిపారు. నేపాల్ ఆర్మీ, పోలీసులు, సాయుధ బలగాలతో కూడిన 82 మంది బృందం శుక్రవారం రాత్రి నుంచి బురదను తొలగిస్తూ లోపలికి సొరంగం లోపలికి వెళ్లేందుకు శతథా కృషిచేస్తోంది. ఇప్పటిదాకా త్రిశూలి, రసువాసహా పలు హైడ్రోపవర్ ప్రాజెక్టుల నుంచి 191 మంది సిబ్బందిని కాపాడారు. మరోవైపు రాజధాని కఠ్మాండును దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే మగ్లింగ్‌కఠ్మాండు జాతీయరహదారిని శనివారం పునరుద్ధరించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు ఆహారం, ఔషధాలు, వైద్య ఉపకరణాలుసహా పలు రకాల సామగ్రిని భారత్ శనివారం సైతం తరలించింది. దీంతో ఇప్పటిదాకా భారత్ నుంచి నేపాల్‌కు 57.6 టన్నుల మేర వరదసాయం అందింది. మిత్రదేశంపై చూపిస్తున్న మమకారానికి నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌదెల్, ఆర్థికమంత్రి స్వర్ణిం వాగ్లే భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎడతెగని వాన..
### కష్టంగా రెస్క్యూ ఆపరేషన్

అత్యంత ప్రభావితప్రాంతాల్లో సహా యక చర్యలకు కుండపోత వర్షాలు అడ్డంకిగా మారాయి. వరద ముంపు ప్రాంతాల్లో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు పడొచ్చని శనివారం నేపాల్ వాతావరణ శాఖ హెచ్చరించింది. కోశీ, భాగమతి, గండకీ, లుంబినా, సుందర్‌పశ్చిమ్ ప్రావిన్స్‌ల్లో, కర్నాలీ కొండ ప్రాంతాల్లో అతి వర్షసూచన ఉందని వాతావరణ శాఖ అధికారి హరిప్రసాద్ దహాల్ చెప్పారు. బురదమయంగా మారిన ప్రాంతాల్లో మళ్లీ వర్షాలు పడితే కష్టమని రెస్క్యూ బృందాలు పేర్కొన్నాయి.

### దాతృత్వ సంస్థల నుంచి వెల్లువెత్తిన విరాళాలు

వరదలో నాశనమైన రోడ్లు, వంతెనలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ఏకంగా రూ.48,000 కోట్లు అవసరం అవుతాయని నేపాల్ ఒక ప్రకటనలో పేర్కొంది. దీంతో తీవ్ర దుఖంలో మునిగిపోయిన బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు, సహాయక, అన్వేషణ కార్యక్రమాలకు తమ వంతు సాయం చేసేందుకు ప్రపంచవ్యాప్తంగా దాతలు ముందుకొస్తున్నారు. భారత్, బ్రిటన్, ఆస్ట్రేలియా, అమెరికా, చైనా, ద.కొరియా. ఐరోపా సమాఖ్య, ప్రపంచబ్యాంక్ ఆర్థిక సాయానికి నడుంబిగించాయి.



# కేంద్ర మంత్రిగా ఈటల!

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేటాయిస్తారని చెబుతున్నారు. అలాగే, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ , ఆదిలాబాద్ ఎస్టీ ఎంపీ గోడెం నగేష్ పేర్లు కూడా రేసులో ఉన్నాయి.

**త్వరలోనే తిపికబురు..:** ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన ఢిల్లీకి రాగానే కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరుగుతోంది. 2029 సార్వత్రిక ఎన్నికల ముందస్తు కసరత్తులతో పాటు, పలు రాష్ట్రాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక–ప్రాంతీయ సమతౌల్యత, యువ నాయకత్వానికి చోటు కల్పించడమే లక్ష్యంగా ఈ భారీ ప్రక్షాళనకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలకు కేంద్ర కేబినెట్‌లో అదనపు బెర్తులు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో సొంత బలాన్ని పెంచుకోవడం, ఏపీలో కూటమి బంధాన్ని మరింత గట్టిపరచుకోవడమే లక్ష్యంగా ఈ పదవుల పంపిణీ ఉండనుండటంతో తెలుగు రాజకీయాల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

# కవిత టార్గెట్ హరీశ్‌రావేనా?

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు వారి వెంట ఉండి మనోధైర్యం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను బీఆర్ఎస్ కేడర్‌కు దూరం చేస్తే వారిలో చాలా మందిని తన వైపు తిప్పుకోవచ్చుననే ఉద్దేశంతోనే కవిత.. హరీశ్‌ను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. ఆమె అనుకున్నట్లు జరిగితే బీఆర్ఎస్‌లోని అసంతృప్త నేతలకు, కేడర్‌కు కవిత పార్టీ ఒక ప్రధాన ప్రత్యామ్నాయంగా మారే అవకాశం ఉంటుంది. కేసీఆర్ కు ఇప్పటికీ అత్యం త ఆప్తుడిగా, నమ్మకస్తుడిగా హరీష్ ఉండటాన్ని కవిత తట్టుకో లేకపోతున్నారు. హరీష్‌ను పార్టీకి దూరం చేయగలిగితే, మళ్లీ కేసీఆర్ మనసు గెలుచుకుని, అవసరమైతే భవిష్యత్తులో బీఆర్ఎస్‌ను తన వేదికతో విలీనం చేసి రీ–ఎంట్రీ ఇవ్వవచ్చనే ఆలోచన కూడా ఆమెలో ఉండి ఉండవచ్చునని భావిస్తున్నారు.

**స్పందించని హరీశ్.. :** తెలంగాణ రాష్ట్రసేన అధినేత కవిత తనపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నా.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్కడా స్పందించడం లేదు. ఎన్ని తీవ్రమైన ఆరోపణలు చేసినా బీఆర్ఎస్‌లోని కొందరు మాట్లాడారే తప్ప.. తనపై కవిత చేసిన ఆరోపణలను ఇప్పటి వరకు ఎక్కడా కౌంటర్ చేయలేదు. ఆయన దృష్టంతా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడంలో నిమగ్నమై ఉన్నారు. కవిత విషయంలో స్పందిస్తే ఆమెకు ప్రాధాన్యం పెరుగుతుందనే భావనలో కూడా ఉండి వచ్చుననే చర్చ జరుగుతోంది. మొత్తంగా చూసుకుంటూ కవిత.. హరీష్‌ను టార్గెట్ చేయడం.. ఆయన మాత్రం పట్టించుకోకపోవడం పొలిటికల్ సర్కిల్‌లో చర్చకు కారణమవుతోంది.

# 'శుద్ధి'పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారని తెలిసే ఈ శుద్ధీకరణ జరిగింది. అంటరానితనం అమలులో భాగంగానే కులోన్మాదులు శుద్ధీకరణకు పూనుకున్నారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి' అని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఒక జాతీయ పార్టీ అధ్యక్షుడికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమది రాజ్యాంగ పరిరక్షణకు, ఆర్ఎస్ఎస్– బీజేపీ భావజాలానికి మధ్య జరుగుతున్న పోరాటమని అభివర్ణించారు. ప్రధాని మోదీ సబ్బండ కులాలు సమానమని ప్రచారం చేస్తుంటే, ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ మాత్రం శుద్ధీకరణను సమర్థించడం శోచనీయమన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మానసిక స్థితికి శుద్ధీకరణ చర్య ప్రతిబింబమంటూ మండిపడ్డారు. ఎస్సీలు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు ఇష్టం లేదని అభిప్రాయపడ్డారు. శుద్ధీకరణ జరిగి ఫ్లట రోజులు గడిచినా, హల్ద్వానీ పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం విస్మయం వ్యక్తం చేశారు.

### మల్లికార్జున ఖర్గేకు న్యాయం జరిగే వరకు పోరాటం

హల్ద్వానీలో శుద్ధీకరణ చర్య ఒక్క ఖర్గేకే పరిమితం కాలేదని, కేంద్ర మంత్రి జితిన్‌రాం మాంఝీ అదే ఆలయాన్ని సందర్శించిన తర్వాతా శుద్ధీకరణ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పటికైనీ కేంద్రంతో పాటు ఉత్తరాఖండ్ ప్రభుత్వం స్పందించి ఖర్గేకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఖర్గేకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ భావజాలం కారణంగా దేశంలో అంటరానితనం పెచ్చరిల్లుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఇప్పటికీ ఎస్సీ వర్గాలకు చెందిన పిల్లలతో మరుగుదొడ్లు శుభ్రం చేయించడం వంటి అమానుషాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లోనైతే కనీసం ఆ సామాజికవర్గాలకు చెందిన వారికి తాగునీరు కూడా దొరకని పరిస్థితి దాపురించిందని విస్మయం వ్యక్తం చేశారు.




# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మొదటి విడతన 70 గ్రామాలను ఎంపిక చేసుకొని సర్వే చేయించామన్నారు. పలుచోట్ల రెవెన్యూ, దేవాదాయ, అసైన్డ్ భూములు కబ్జాకు గురవుతుండడం తమ దృష్టికి వచ్చిందని, వీటిని అరికట్టేందుకు తాము కఠిన చర్యలు తీసుకుంటున్నా మన్నారు. రానున్న సంవత్సర కాలంలో ప్రతి అంగుళాన్ని సర్వే చేస్తామని, వివాదారహిత భూములన్నింటికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం రూ.8 లక్షల ఇరవై ఒక్క వేల కోట్ల అప్పును తమ ప్రభుత్వంపై మోపినప్పటికీ తల తాకట్టు పెట్టైనా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. గడచిన రెండున్నర సంవత్సరాల్లోరాష్ట్రంలో మహిళలకు 63 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జనం బ్రహ్మ రథం పడుతున్నారని, హైదరాబాద్‌లో కోట్ల రూపాయల విలువచేసే భూముల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మించి ఇస్తున్నామన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల రైతుల సమస్యలకు పరిష్కారం పట్టాలు ఇవ్వడమేనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 36వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను నిర్మిస్తున్నామని, తుంగతుర్తి నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలతో రోడ్లు మంజూరు చేశామని, మరో 200 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఉన్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, సీసీఎల్ ఏ సెక్రటరీ లోకేష్ కుమార్, ల్యాండ్ సర్వేస్ సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అడిషనల్ కలెక్టర్ హరి సింగ్ ,ఆర్డీవోలు, తహసిల్దారులు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులపై దయచూపని కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)



చేరవేయాలని పిలుపునిచ్చారు. "దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. దివ్యాంగుల హక్కుల చట్టం–2016 అమలు చేయండి. వారికి ఉద్యోగాల్లో 4 శాతం, పదోన్నతుల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. ప్రత్యేక నియామక ప్రక్రియ చేపట్టి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయండి. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వండి. ఇచ్చిన హామీ మేరకు వారి పింఛన్‌ను రూ.6 వేలకు పెంచాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్కొక్కరికీ ఇప్పటి వరకు 33 నెలలకు సంబంధించి రూ.66 వేల పింఛను బకాయి ఉందని అన్నారు. "కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం నీరుగార్చింది. తులం బంగారం ఇస్తామని చెప్పి ఆడపిల్లలు, మహిళలను మోసం చేసింది. హైడ్రా కమిషనర్‌ను తొలగించాలని హైకోర్టు సూచించినా పట్టించుకోవడం లేదు" అని హరీశ్‌రావు విమర్శించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ...కేసీఆర్‌కు దివ్యాంగుల కష్టాలు తెలిసే అడగకుండానే రూ.4,116 పింఛను ఇచ్చారన్నారు. వచ్చే నెల 4న దివ్యాంగులతో కలిసి ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా భారాస అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం

**హైదరాబాద్, ఆగస్టు 29 (ప్రజాతీర్పు)**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఛైర్మన్ కేశవరావు, సభ్యులు రాములునాయక్, శోభన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాంలు శనివారం సీఎంతో భేటీ అయ్యారు. సమావేశంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని అమరవీరుల స్మారక చిహ్నం వేదికగా 13 వేల మందికిపైగా తెలంగాణ ఉద్యమకారులతోపాటు వివిధ జేఏసీలు, ప్రజాసంఘాలు, కవులు, కళాకారులు, మహిళా ఉద్యమకారుల నుంచి సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి... ఉద్యమకారుల వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా నివేదికను కమిటీ సీఎంకు సమర్పించింది. ఉద్యమకారుల డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లింది. త్వరితగతిన కసరత్తు: ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తూ వారి సేవలకు తగిన గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్/పోర్టల్ ఏర్పాటు, డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ, జిల్లాల వారీగా సమన్వయం, అవసరమైన పరిపాలన వనరుల కల్పన వంటి అంశాలలో కమిటీకి సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం కమిటీ ఛైర్మన్, సభ్యులు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జీవో నెం.679 ద్వారా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లపై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# కార్యాచరణను సిద్ధం చేసిన బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)



కమలం పార్టీ సమరానికి సన్నద్ధమైంది. ఈ నిరసనల ద్వారా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు శనివారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు అధ్యక్షతన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కీలక సమావేశం జరిగింది. ఈ భేటీలో రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు, 22ఏ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, రైతుల సమస్యలపై నేతలు చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానా లపై సమగ్రంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌతమ్‌రావు మీడియాతో మాట్లా డారు. సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 22ఏపై బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి రెండు రోజుల దీక్ష, 7వ తేదీన ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేవైఎం మహా ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ యాత్ర త్వరలో నిర్వహిస్తాం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు మండిపడ్డారు. ప్రజాసమస్యలపై బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని, క్షేత్రస్థాయి నుంచి ప్రజా ఉద్యమాలను ఉధృ తం చేసి, రేవంత్‌రెడ్డి సర్కార్ మెడలు వంచుతామని ఆయన స్పష్టం చేశారు.

### సమన్వయంతో ముందుకెళ్తాం..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులందరూ సమన్వయంతో కార్యాచరణ రూపొందించి, ముందుకు వెళు తున్నామని తెలిపారు. ప్రస్తుతం పాలిటె క్నిక్ విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగ అంశాలు, రైతుల సంక్షోభంపై దృష్టి సారించామన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు, రైతుల సమస్యలపై దశలవారీగా చేపట్టాల్సిన ప్రజా పోరాటాలపై పక్కా ప్రణాళికతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించనున్నారని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా వికారాబాద్, తాండూర్ రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులను పరిశీలించనున్న ట్టు వివరించారు. చేవెళ్ల నియోజకవర్గంలో 90 శాతానికిపైగా రోడ్లను కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర సంస్థాగత ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్‌బాబు, ఎమ్మెల్సీలు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బంగారు గనులతో సింగరేణికి 37.75 శాతం రాయల్టీ

**కర్నూలు, ఆగస్టు 29 (ప్రజాతీర్పు)**

ఇప్పటివరకు బొగ్గు వెలికితీతకు పరిమితమైన సింగరేణి సంస్థ తాజాగా బంగారం గనుల తవ్వకాలపై కూడా దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వేలంలో కర్నూలులోని దేవదుల్ల గోల్డ్, కాపర్ ఎక్స్‌ప్లోరేషన్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ దక్కించుకుంది. మొత్తం 199.13 చదరపు కిలోమీటర్ల పరిధిలో కర్ణాటక మైనింగ్ శాఖతో కలిసి సుమారు రూ.90 కోట్ల వ్యయంతో సర్వే, అన్వేషణ పనులను ప్రారంభించినట్లు సమాచారం. ఈ ప్రాంతంలో ఖనిజాల తవ్వకాల ద్వారా సింగరేణి సంస్థకు 37.75 శాతం రాయల్టీ లభించనున్నట్లు అధికారులు వెల్లడించారు. బంగారం, ఇతర విలువైన ఖనిజాల అన్వేషణలో సింగరేణి అడుగుపెట్టడం సంస్థకు కొత్త అవకాశాలను తీసుకురానుందని భావిస్తున్నారు.



# చిలకరావును పరామర్శించిన తాటి వెంకటేశ్వర్లు

- నారాయణపురంలో మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**అశ్వారావుపేట, ఆగస్టు 29, (ప్రజా తీర్పు):**

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పులగడప చిలకరావు ఇటీవల ప్రమాదంలో కాలు విరిగి ఖమ్మం వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నేరుగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పండ్లు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తాటి వెంకటేశ్వర్లు గ్రామానికి రాగానే జక్కుల రాంబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఆయన వెంట కాసాని చంద్రమోహన్, జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, గుడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ, ఆరేపల్లి గోవింద్, శెట్టిపల్లి రఘురాం ఉన్నారు. ఈ కార్యక్రమంలో నారం అనురాధ, వార్డు సభ్యురాలు కనకమ్మ, తోడేం అనురాధ, జక్కుల నాగమణి, అల్లం సీతారాములు, కవులూరి నరేష్, కాటూరి నాగు, యాదిరాజు దుర్గారావు, జక్కుల సందీప్, శానంపూడి వెంకన్నబాబు, జక్కుల సుధీర్, కోట సింహాచలం, అల్లం ఎల్లయ్య, పులగడప దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## రోల్లపాడు, లచ్చగూడెంలో ఫారం పాండ్ల పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ విద్యా చందన

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 29**

టేకులపల్లి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యా చందన టేకులపల్లి మండలంలోని రోల్లపాడు మరియు లచ్చగూడెం గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ఫారం పాండ్ల పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్లను పరిశీలించి కూలీలతో మాట్లాడారు.ప్రతిరోజూ ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం ఎనభై మంది కూలీలు పనులకు హాజరయ్యే విధంగా చూడాలని, సోమవారం నుండి ప్రతి పంచాయతీలో కనీసం ఐదు నుండి ఆరు ఫారం పాండ్ల పనులను ఎక్కువ మంది కూలీలతో చేపట్టి పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొండపల్లి శ్రీదేవి , లచ్చగూడెం సర్పంచ్ ఎదుల్లపల్లి వెంకటేశ్వర్లు రోల్లపాడు సర్పంచ్ కోడెం రాఘవమ్మ గ్రామ కార్యదర్శులు రాజు, సునీత, సాంకేతిక సహాయకులు చంద్ మల్, బీముడు, క్షేత్ర సహాయకులు సత్యనారాయణ, బీముడు, ఏపీవో కె శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 29**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో తాండూర్ మండల కార్యాలయ ఉద్యోగులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంపీడీఓ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ వేతన సవరణను వెంటనే అమలు చేయాలని, నూతన పింఛను విధానం (సి పి ఎస్)ను రద్దు చేసి పాత పింఛను విధానం (ఓ పి ఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల కరువు భత్యం (డీఏ)ను విడుదల చేయడంతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగులకు సంబంధించిన రూ.12 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా సెప్టెంబర్ 10వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# చదువులతో పాటు క్రీడలు అవసరం

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 29.**



గ్రామీణ ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం...ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. హాకీక్రీడాకారుడు, భారతరత్న మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతి జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జగిత్యాల స్వామి వివేకానంద మినీ స్టేడియం లో శనివారం జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన క్రీడా పోటీలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . ఇటీవల పదవి విరమణ పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వ ప్రసాద్ ను సత్కరించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ హాకీ దిగ్గజం, భారతరత్న మేజర్ ధ్యాన్‌చంద్ గారు క్రీడా రంగానికి అందించిన సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకం.

**చదువులతో పాటు క్రీడలు అవసరం..**

క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాదు. అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. గెలుపోటములను సమానంగా స్వీకరించడం నేర్పిస్తాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడా మైదానాల ఏర్పాటు, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోంది. జగిత్యాల మినీ స్టేడియం లో బాస్కెట్ బాల్ కోర్టు పూర్తి కి 10 లక్షలు మంజూరు చేస్తాం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు..క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగం. ఇండోర్ స్టేడియం ను విద్యార్థులు యువత ఉపయోగించుకోవాలి..జగిత్యాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగాలి. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,కమిషనర్ సత్య ప్రణవ్, రవి బాబు,కౌన్సిలర్ అరవ లక్ష్మీరాజు,టి ఎం జి ఓ అధ్యక్షులు నాగేందర్,జిల్లా రెవెన్యూ అధ్యక్షులు వకీల్, యూత్ నాయకులు జంగిలిశశి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్‌లో 9 మంది యువకుల అరెస్ట్

- హ్యాష్ ఆయిల్, గంజాయి, డ్రగ్ టాబ్లెట్లు స్వాధీనం - విలువ రూ.6.50 లక్షలు

**కరీంనగర్, ఆగస్టు 29 (ప్రజాతీర్పు)**

హ్యాష్ ఆయిల్, గంజాయి సేకరణ, రవాణా, విక్రయాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో కరీంనగర్ రూరల్ పోలీసులు 9 మంది యువకులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు బొమ్మకల్‌లోని నేచర్ క్యూర్ హాస్పిటల్ సమీపంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిని మొగ్రి ఆకాష్, పుట్టపాక విష్ణు సాయి, భైనవేని నితీష్, కోసిని బాలచంద్ర, గుండు మనోహర్, విస్కుమల్లి విశాల్, గుండు కృష్ణగిరి, సిరిసిల్ల ప్రభాస్, మకుల శివప్రసాద్గా పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుల వయస్సు 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండగా, కరీంనగర్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాలకు చెందినవారిగా తెలిపారు. వీరిలో కొందరు బీటెక్, డిగ్రీ, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు చదివినట్లు పోలీసులు పేర్కొన్నారు. విచారణలో హ్యాష్ ఆయిల్, గంజాయిని సంయుక్తంగా సేకరించి కరీంనగర్ నగరం, పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలోని కొండ ప్రాంతాలు, సరిహద్దు ప్రాంతాల నుంచి తక్కువ ధరకు మత్తు పదార్థాలను కొనుగోలు చేసి, రైల్వే మార్గం ద్వారా కరీంనగర్‌కు తరలించి అధిక ధరలకు విక్రయించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా సుమారు రూ.7 లక్షల వరకు లాభాలు ఆర్జించినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి సరుకును తీసుకురావడానికి కొంతమంది సహచరులను సరిహద్దు ప్రాంతాలకు పంపినట్లు వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్నవి: హ్యాష్ ఆయిల్ -- సుమారు 500 గ్రాములు/మిల్లీలీటర్లు

గంజాయి -- 500 గ్రాములు డ్రగ్ టాబ్లెట్లు -- 60 సిరంజీలు -- 14 హ్యాష్ ఆయిల్ వినియోగానికి ఉపయోగించే పరికరాలు మొబైల్ ఫోన్లు -- 8 స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల ప్రభుత్వ అంచనా విలువ -- రూ.6.50 లక్షలు అలాగే, నిందితుల్లో ఒకరి సమాచారం మేరకు డీమార్ట్ సమీపంలోని ఓ మెడికల్ షాపును పోలీసులు విచారించారు. అక్కడి నుంచి డ్రగ్ టాబ్లెట్లు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం రావడంతో అధికారులు పరిశీలన చేపట్టి, విచారణ అనంతరం షాపు నిర్వాహకుడిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులపై చీణూూ్ాూాష్, ణతీబస్త్రం్ాూాష్ మరియు ఇతర వర్తించే చట్టాల కింద కేసులు నమోదు చేశారు. వారిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను శాస్త్రీయ పరీక్షల కోసం ఖీూాకు పంపనున్నట్లు వెల్లడించారు.

# ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి..

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 29.**



ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంధ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి పేద బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయించాలని అన్నారు. బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. పునర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి లోని యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మపురి అగ్రహారం బ్రాహ్మణులు, వేద పండితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముందుకు సాగుతామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. రూ. 40 కోట్లు బైపాస్ రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం రూ.10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా నరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరాలను వివరించారు.

# డంప్‌యార్డ్‌లో చెత్త గుట్టలు తగ్గడం లేదు. కొందరి ఇళ్లలో నోట్ల కట్టల గుట్టలు పెరుగుతున్నాయి

- కరీంనగర్ డంప్‌యార్డ్‌ను వెంటనే తరలించాలి: తెఓంగాణ రక్షణ సేన

**కరీంనగర్, ఆగస్టు 29 (ప్రజాతీర్పు)**

కరీంనగర్ నగర ప్రజల ఆరోగ్యం, పర్యావరణానికి తీవ్ర ఇబ్బందిగా మారిన డంప్‌యార్డ్‌ను నగరానికి దూరంగా వెంటనే తరలించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. "డంప్‌యార్డ్‌లో చెత్త గుట్టలు తగ్గడం లేదు కానీ, కొందరు అధికారులు, కొందరు ప్రజాప్రతినిధుల ఇళ్లలో నోట్ల కట్టల గుట్టలు పెరుగుతున్నాయి" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై పాలకులకు సరైన శ్రద్ధ లేదని ఆరోపించారు. కరీంనగర్ నగరంలోని వివిధ డివిజన్ల నుంచి ప్రతిరోజూ సుమారు 150 మెట్రిక్ టన్నుల చెత్త డంప్‌యార్డ్‌కు చేరుతోందని, ఇప్పటికే సుమారు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని హరిప్రసాద్ తెలిపారు. డంప్‌యార్డ్ పరిసర ప్రాంతాలతో పాటు నగరంలోని అనేక ప్రాంతాల ప్రజలు దుర్వాసన, పొగ, దోమలు, కాలుష్యం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారంలోకి వస్తే డంప్‌యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని గతంలో హామీలు ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని విమర్శించారు. డంప్‌యార్డ్ తరలింపునకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని పేర్కొన్నారు.




**బయోమైనింగ్ ప్రక్రియపై ప్రశ్నలు**

డంప్‌యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో బయోమైనింగ్ ద్వారా తొలగించే ప్రక్రియ ఏమైందని హరిప్రసాద్ ప్రశ్నించారు. ఇప్పటికే సుమారు రూ.25 కోట్ల ప్రజాధనం ఖర్చయినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని ఆరోపించారు. వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణ రక్షణ సేన డిమాండ్లు**

- కరీంనగర్ డంప్‌యార్డ్‌ను నగరానికి దూరంగా వెంటనే తరలించే చర్యలు చేపట్టాలి.
- పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో పూర్తిగా తొలగించాలి.
- డంప్‌యార్డ్ కారణంగా ప్రజలకు ఎదురవుతున్న ఆరోగ్య, పర్యావరణ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి.
- నగరంలో తడి, పొడి చెత్తను పూర్తిస్థాయిలో వేరు చేసి శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేయాలి.
- భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత వ్యర్థాల నిర్వహణ విధానాన్ని అమలు చేయాలి.

ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం రానున్న రోజుల్లో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జి చెన్నమల్ల చైతన్య, బీసీ విభాగం అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, ఆదివాసీ విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రాజేందర్, ధీటి రమేష్, మడిపల్లి వినీత్, లింగంపల్లి శ్రీనివాస్, కొత్తూరు రఘు, ఎండి హుస్సేన్, నూతి సాయి చరణ్, ఎండి రజి, బి. రాజు, విద్యాసాగర్, సూత్రాల రాజన్న, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు పిన్నింటి సంగీతారెడ్డి, ఎండి సల్మా, పొన్నం శిరీష, జంగా అపర్ణ, కొలిపాక గౌతమి, కుతాడి రజిత, కుసుంబ మంజులా రెడ్డి, కొరిమి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల ప్రజాసేవకు అంతర్జాతీయ పట్టాభిషేకం

- పుదుచ్చేరి వేదికపై కేశెట్టి సంతోష్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్
- సేవా స్ఫూర్తికి ప్రపంచస్థాయి గుర్తింపు నేటి నుంచి డాక్టర్ సంతోష్ కుమార్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 29**



మంచిర్యాల జిల్లా తాండూరు ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, గత మూడు దశాబ్దాలుగా నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాండూరు మండలం కి చెందిన యువకుడు అభినవ కల్చరల్ సోషల్ స్పోర్ట్స్ ఎడ్యుకేషనల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లైక్ టు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ సభ్యులు కేశెట్టి సంతోష్ కుమార్ (అభినవ సంతోష్ కుమార్) కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. శనివారం పుదుచ్చేరిలోని కంబన్ కలైయరంగం ఆడిటోరియంలో నిర్వహించిన సామాజిక నాయకులు దార్శనికుల సమ్మేళనం 2026 కార్యక్రమంలో ఆయనకు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ డైరెక్టర్, తమిళనాడు మాజీ న్యాయమూర్తి డాక్టర్ కె. వెంకటేశన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పి.ఆర్. శంపత్, ఐఏఎస్, ప్రపంచ శాంతి సంస్థ, ఐక్యరాజ్యసమితి ప్రతినిధి, ప్రపంచ బౌద్ధ సమాఖ్య అధ్యక్షులు రాయబారి డాక్టర్ పర్వీందర్ సింగ్, అంతర్జాతీయ న్యాయవాది డాక్టర్ కావేటి శ్రీనివాసరావు, యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ పి. అమృతవల్లి, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కమిషనర్ డాక్టర్ కె. సుకుమార, చెన్నై మద్రాస్ హైకోర్టు గౌరవ మధ్యవర్తి డాక్టర్ ఎస్. సిద్దార్థన్ , గౌరవ అతిథులుగా కెనడాకు చెందిన న్యాయవాది కాలీసిస్ టెలెష్, అంతర్జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి చైర్మన్ డాక్టర్ సందీప్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జిల్లా కోర్టు మాజీ సహాయ న్యాయమూర్తి డాక్టర్ హరిదాస్, భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీ సభ్యులు, యూనివర్సిటీ డీన్ డాక్టర్ నాగేశ్వరరావు చితిరాల, కర్ణాటక భారతీయ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, యూనివర్సిటీ సంయుక్త డైరెక్టర్ డాక్టర్ ఎం. రామచంద్ర తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

**ప్రజల కష్టాల్లో అండగా... సేవలో ముందంజగా**

కేశెట్టి సంతోష్ కుమార్ గత 30 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు వన్ ఇన్ నిర్వహిస్తూ ఇప్పటివరకు 98 సార్లు రక్తదానం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉ తెలంగాణ గవర్నర్ నరసింహన్ చేతులమీదుగా ఉత్తమ రక్త దాత అవార్డ్ తీసుకున్నారు, పేదలకు సహాయ కార్యక్రమాలు, విద్యార్థులకు ప్రోత్సాహం, పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు, విద్యా సహాయం, వైద్య శిబిరాలు, ఉచిత వైద్య సహాయం, మహిళా సాధికారత, యువతలో సేవా దృక్పథం పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక అవగాహన, ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు,పొందుతున్నారువేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అంబలి, మజ్జిగ, మంచినీటి పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పేదలు, వృద్ధులు, నిరుపేదలకు అన్నదానం, వస్త్రాలు, నిత్యావసర వస్తువులు, అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయం లోనూ ప్రజలకు అండగా నిలిచి ఆహారం, నిత్యావసర సరుకులు, ఇతర అత్యవసర సహాయాలను అందించారు. గత 17 సంవత్సరముగా పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి సంవత్సరం హరిత గణపతులు (మక్కా మట్టితో చేసిన మట్టి గణపతులు మొక్కలు ) ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యం ఇస్తూ అన్నదానం, వైద్య సహాయం, రక్తదానం, విద్యా సహాయం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ సేవే లక్ష్యం...మానవత్వమే మార్గం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. కష్టాలు...కన్నీళ్లు... ఎక్కడో... మా చేతులు అక్కడే" ఈ నినాదాన్ని తన సేవా జీవితానికి మార్గదర్శకంగా చేసుకున్న సంతోష్ కుమార్, ఎవరికైనా కష్టం వస్తే "నేనున్నాను" అంటూ ధైర్యం చెప్పడం, ఇతరుల బాధను తన బాధగా భావించి అండగా నిలవడం తన సేవా సిద్ధాంతంగా,మార్చుకున్నారు. అవార్డు కోసం సేవ చేయలేదు... సేవ చేసినందుకు అవార్డు వచ్చింది , డబ్బుతో సంపాదించేది ఆస్తి...సేవతో సంపాదించేది ప్రజల గుండెల్లో స్థానం,మన కోసం జీవిస్తే జీవితం ఇతరుల కోసం జీవిస్తే చరిత్ర. ఒక్కరి కన్నీరు తుడవడం చిన్న సహాయం కాదు , ఒక జీవితానికి ఆశను ఇవ్వడం అనే స్ఫూర్తిదాయక భావాలతో ఆయన సేవా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ గౌరవం ఒక్కరి విజయం కాదు తనకు లభించిన గౌరవ డాక్టరేట్‌పై డాక్టర్ కేశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ గౌరవం తన ఒక్కరి విజయం కాదని అభినవ సంస్థ సభ్యులు, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు, అధికారులు, అనధికారులు, మీడియా మిత్రులు, పాత్రికేయులు, తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అందరి సహకారం, ఆశీస్సుల ఫలితమేనని తెలిపారు. తన సేవా ప్రయాణంలో అడుగడుగునా తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గౌరవం పెరిగిన కొద్దీ బాధ్యత మరింత పెరుగుతుందని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. పుదుచ్చేరి వేదికపై ప్రముఖుల సమక్షంలో గౌరవ డాక్టరేట్ అందుకోవడం కేశెట్టి సంతోష్ కుమార్ మూడు దశాబ్దాల నిస్వార్థ ప్రజాసేవకు లభించిన ప్రతిష్ఠాత్మక గుర్తింపుగా నిలిచింది. సేవే లక్ష్యం... మానవత్వమే మార్గం... ప్రజల ఆశీస్సులే నిజమైన పురస్కారం అని డా. అభినవ సంతోష్ కుమార్ తెలిపారు

# ఇద్దరి దారుణ హత్యకు దారితీసిన వేపచెట్టు

- కన్న తండ్రిని కూడా నరికి చంపిన కసాయి కొడుకు.
- అడ్డొచ్చిన ఎస్ఐపై రాళ్లతో దాడి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 29**



వేపచెట్టు కోసం కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్న తగాదా... ఇద్దరి దారుణ హత్యకు దారితీసిన ఉదంతం. ఇరువర్గాల పరస్పరం దాడులతో అమరబోయిన వెంకటేశ్వర్లును గొడ్డలితో నరకడంతో పాటు, అడ్డొచ్చిన కన్న తండ్రి భూక్య సైదులు ను కూడా ఆవేశంలో అతికిరాతకంగా హత్య చేసిన భూక్య రాము. మేళ్లచెరువు (మం) ఎర్రగట్టు తండాలో ఘటన. ఘటన స్థలానికి చేరుకున్న స్తానిక ఎస్ఐ నవీన్‌పై రాళ్లతో దాడి, తలకు తీవ్రగాయం. చికిత్స కోసం ఎస్ ఐ ను హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలింపు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు

# 40వ వార్డులో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )ఆగస్టు 29**




జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో ఖైరా బేగం రేషన్ డీలర్ షాపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. రేషన్ స్మార్ట్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ ఖైరా బేగం, లబ్ధిదారులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సవాళ్లను స్వీకరించి ఉన్నత లక్ష్యాలను సాధించాలి







## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 29**

విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా స్వీకరించి, సరైన మార్గంలో పయనిస్తూ తమ లక్ష్యాలను సాధించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడి పేటలో గల కేంద్రీయ విద్యాలయంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంతో పోల్చితే కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం సంతోషంగా ఉందని, ప్రస్తుతం 600 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాలకు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలిసి చదువుకోవడం, పరస్పరం నేర్చుకోవడం వల్ల వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులలో సమగ్ర వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాల జీవితం భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసే వేదిక అని తెలిపారు. జీవితంలో లక్ష్యాలను సాధించడం కొరకు సరైన మార్గంలో పయనించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. విద్యతో పాటు సంగీతం, నృత్యం, క్రీడలు, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ రంగాలలో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వం రూపుదిద్దుకుం టుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాలలో చిన్న వయసు నుంచే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అభినందనీయమని, జీవితంలోని ప్రతి రంగంలోనూ నాయకత్వ లక్షణాలు అవసరమని తెలిపారు. 5--6 సంవత్సరాల వయసు నుండి పిల్లలలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణ, బాధ్యతాయుత భావనలను పెంపొందించాలని తెలిపారు. కేంద్ర విద్యాలయాల విధానం దేశవ్యాప్తంగా విద్యార్థులకు బహుభాషా, బహుసాంస్కృతిక, బహుప్రాంతీయ వాతావరణాన్ని కల్పిస్తుందని, కుల, మత, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకూడదని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబంతో పాటు గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా, దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను మంచి విద్యాసంస్థలలో చదివిస్తున్నారని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్నేహానికి సార్థకత: స్నేహితుడి కుటుంబానికి 1996 బ్యాచ్' ఆపన్నహస్తం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 29**

టేకులపల్లి :మండలం, దాస్ తండా పంచాయతీ పరిధిలోని లచ్చ తండా గ్రామానికి చెందిన మాజీ అక్షర భారతి మండల కోఆర్డినేటర్, మిషన్ భగీరథ విభాగం ఆపరేటర్ బాదావత్ హరిదాసు ఈనెల21న.అనారోగ్యంతో అకాల మరణం చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం ఆయన స్వగ్రామమైన లచ్చ తండాలో నిర్వహించినకర్మకాండలకార్యక్రమానికి హరిదాసు పాఠశాల నాటి మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఒకప్పుడు ఒకే తరగతిలో కలిసి చదువుకుని, భవిష్యత్తుపై వెయ్యి ఆశలతో అడుగులు వేసిన బాల్య మిత్రుడు నేడు తమ మధ్య లేడనే చేదు నిజాన్ని దిగమింగలేక తోటి స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు.రూ. 30,000 ఆర్థిక సాయం అందజేత కష్ట కాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన స్నేహానికి గుర్తింపు అని నిరూపిస్తూ, 1996 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన క్లాస్‌మేట్స్ అందరూ ఏకమయ్యారు. హరిదాసు కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని, తమ వంతుగా బాధ్యత తీసుకుంటూ రూ. 30,000 ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ మానవీయ కార్యక్రమంలో హరిదాసు స్నేహితులు భాను కిరణ్, కనకరాజు, సుమన్, రమేష్, చిన్నేశ్వరరావు, యాదాచారి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శంకరాచారి, సతీష్, పొగాకు సతీష్, మల్లీశ్వరి, విజయకుమారి, లీలా ప్రసాద్, శివ కుమార్ తదితరులు పాల్గొని హరిదాసుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.



# తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై జలమండలి జీఎంకు వినతిపత్రం

- త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని కోరిన డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికిరణ్

**కుత్బుల్లాపూర్: ఆగస్టు 29 (ప్రజా తీర్పు)**

నియోజకవర్గంలోని 292 సాయిబాబానగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలపై డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికిరణ్ జలమండలి అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు శనివారం జలమండలి జీఎం మాధవిని కలిసి స్థానిక సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. భగత్‌సింగ్ నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల రోజువారీ జీవనానికి ఇబ్బందిగా మారుతున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు స్పందించాలని ఆకుల హరికిరణ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కరణ్, మైనారిటీ చైర్మన్ జఫర్, సీనియర్ నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గీతాంజలి పాఠశాలలో ఘనంగా మాతృభాష మరియు అంతర్జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 29 ప్రజా తీర్పు ప్రతినిధి**

గీతాంజలి పాఠశాలలో గిడుగు రామ్మూర్తి మరియు హాకీ దిగ్గజం ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని క్రీడా దినోత్సవం మరియు మాతృభాష దినోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణ యాసలు మాట్లాడుతూ మనం మరిచిన పల్లె పదాలతో గేయాలతో వీనుల విందు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ రాజేష్ ముందుగా గిడుగు రామ్మూర్తి మరియు మేజర్ ధ్యాన్చందుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పాఠశాల తెలుగు అధ్యాపకులు బి వీరన్న ఎం అజయ్ కె రోజా సిహెచ్ సంధ్య లు నిర్వహించిన తెలుగు సామెతల మరియు చమత్కార పద్యాల పోటీలను చూసి ఆనందించానని విద్యార్థులలో తెలుగు పట్ల గల అభిమానానికి వాక్చాతుర్యానికి మంత్రముగ్ధున్ని అయ్యానని పట్టుదలతో ప్రయత్నిస్తే చిన్న వయసులో ఏదైనా నేర్చుకోగలమని తెలిపారు పలు కార్యక్రమాలలో మొదటి బహుమతులు సాధించిన విద్యార్థులకు అలాగే జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించి ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని పోటీలను తిలకించి విద్యార్థులలోని ప్రతిభా పాటవాలను కృషిని చూసి వారిని కరతాల ధ్వనులతో ఉత్సాహపరిచి వారి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# 35 ఏళ్ల సుదీర్ఘ సేవలకు వీడ్కోలు.. వేణుగోపాల స్వామి పదవీ విరమణ

**కుత్బుల్లాపూర్,ఆగస్టు 29 ప్రజా తీర్పు**



విద్యుత్ రంగంలో 35 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించిన టీజీ ట్రాన్స్‌కో శాపూర్‌నగర్ 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ ఏఈడీ శ్రీ బి. వేణుగోపాల స్వామి ఈ నెల 31-08-2026న పదవీ విరమణ చేయనున్నారు. విద్యుత్ సంస్థలో సుదీర్ఘకాలం విధులు నిర్వహిస్తూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సహచర ఉద్యోగులు, అధికారులు మరియు సిబ్బందితో సత్సంబంధాలు కొనసాగించిన ఆయన సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. 35 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో విద్యుత్ సరఫరా వ్యవస్థకు ఆయన అందించిన సేవలు, విధి పట్ల చూపిన నిబద్ధత ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ షౌకత్ పాషా బి. వేణుగోపాల స్వామికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కొత్త జీవిత అధ్యాయంలో కుటుంబ సభ్యులతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని, భవిష్యత్తులో మరిన్ని ఆనందకరమైన రోజులు చూడాలని కోరుకుంటూ "హ్యాపీ రిటైర్మెంట్" శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తాం..

- అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు..
- దట్నూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ) ఆగస్టు29**



జగిత్యాల జిల్లాలో మిగిలిపోయిన అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రపంచం కొనియాడిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజల సంక్షేమం జరిగిందని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆలోచనతో దేశంలో ఇందిరమ్మ వాడలు లేని గ్రామాలు లేవని మంత్రి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం సంక్షేమ శాఖకు బాకీ ఉన్న రూ. 100 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలతో సంక్షేమ హాస్టళ్లలో 10వ తరగతి విద్యార్థులకు 99% ఉత్తీర్ణత సాధించారని మంత్రి వివరించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా యువతకు ఉన్నత విద్య చదువుకోవడానికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి ధర్మపురి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ధర్మపురిలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించామని మంత్రి వివరించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువకులు రాణించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంది నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. దట్నూరు గ్రామంలో బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెక్కం గంగారాం, గొల్లపెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, గొల్లపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, జగిత్యాల జిల్లా మాజీ గంధ్రాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, అంబేద్కర్ సంఘ జిల్లా అధ్యక్షులు హనుమాడ్లు, గొల్లపెల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష ఎన్నికలు

- ఎన్నికల అధికారి వడ్నాల నరేందర్కూ చన రవీందర్, పెండం భాస్కర్, గాజుల రాము

**నర్సంపేట టౌన్ ఆగస్టు 29 ప్రజా తీర్పు ప్రతినిధి**

02 సెప్టెంబర్ 2026 బుధవారం ప్రమాణస్వీకారం స్థానిక నర్సంపేట పట్టణం యందు పట్టణ పద్మశాలి సంఘం నర్సంపేట కార్యాలయం నందు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా కూచన రవీందర్ ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్ కోశాధికారి గాజుల రాము లను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి వడ్నాల నరేందర్ మాట్లాడుతూ గతంలో పట్టణ పద్మశాలి సంఘం నర్సంపేట సర్వసభ్య సమావేశం నిర్వహించుకోగా నూతన మార్పుకై అధ్యక్ష పదవికి 22 మంది నామినేషన్లు సమర్పించగా ఈరోజు 29 ఆగస్టు 2023 శనివారం రోజున మధ్యాహ్నం ఒంటిగంట లోపు 21 మంది స్వచ్ఛందంగా నామినేషన్లు ఉపసంహరించుకోగా కూచన రవీందర్ ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి అర్హులు కావడం పద్మశాలి ప్రతి కుల బాంధవులకు ఆనందంగా వ్యక్తపరుస్తూ పూర్వపు కమిటీ వారిని సగరవంగా స్వాగతించుకుంటూ అధ్యక్షులు కమిటీ బృందం చే 02 సెప్టెంబర్ 2026 బుధవారం రోజున ప్రమాణ స్వీకారం ఉంటుందని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎన్నికల అధికారి వడ్నాల నరేందర్ ఎన్నికల కన్వీనర్ బాల్నే సర్వేషం ఎన్నికల సహాయ అధికారి వెంగళ వేణుగోపాల్ పూర్వపు అధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్ కూచన శ్రీనివాస్ గడ్డం రాజేందర్ పెండం శివానంద్ గాజుల సాంబయ్య పర్ష శ్రీధర్ శ్రీరాముల కోటేశ్వర్ గొట్టుముక్కుల సురేందర్ బాల్నే జగన్ బాలింగం సురేందర్ మాచర్ల రమేష్ సామల సత్యం గొట్టుముక్కల శ్రీనివాస్ అడ్డగట్ల చంద్రమౌళి మెరుగు సాంబయ్య వెల్దండి వెంకటేశ్వర్లు అడ్డగట్ల బిక్షపతి గడిదాసు పైడి నల్ల శ్రీనివాస్ దినేష్ అంది రమేష్ బంక పరమేశ్వర్ కుసుమ రామస్వామి వలస సత్యనారాయణ మార్త రాజేష్ మండల వెంకటస్వామి హర్ష మార్కండేయ కొలుపక గోవర్ధన్ వంగ రాజేందర్ సామల నర్సింగ్గం నర్సంపేట పట్టణం,మార్కండేయ కాలనీ, సర్వాపురం కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.




## భారతీయ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కోరుట్ల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కోరుట్ల జూలై 29 (ప్రజాతీర్పు)**

భారతీయ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కోరుట్ల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.నూతన కమిటీ అధ్యక్షులుగా కొంపల్లి సురేష్, ఉపాధ్యక్షులుగా రాచకొండ రోజా, ప్రధాన కార్యదర్శిగా సుతారి నవీన్, వ్యవస్థాపక కార్యదర్శిగా రసభక్తుల రాజశేఖర్ ఎన్నికయ్యారు.సంయుక్త కార్యదర్శులుగా బొద్దు నరేష్, ముక్రముద్దీన్ హైదర్, కోశాధికారిగా రాస గౌతమ్ ఎన్నికయ్యారు.సీనియర్ కార్యవర్గ సభ్యులుగా బద్ది నర్సయ్య, చిట్యాల లచ్చయ్యలను ఎంపిక చేశారు.కార్యవర్గ సభ్యులుగా రాములు వోర్సు, పూదరి ఉమా, రోజా రాణి, పద్మకళ, రంజిత, వినయ్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షులు మగ్గిడి నర్సయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మరిపల్లి గంగాధర్ శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. నూతన కమిటీ సంఘం అభివృద్ధికి, న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.



# అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడక

- సెంట్రల్ లైటింగ్ ఎప్పుడు వెలుగుతుందో.. చీకట్లోనే ప్రధాన రహదారి

**అశ్వారావుపేట, ఆగస్టు 29 (ప్రజా తీర్పు):**

అశ్వారావుపేట పట్టణ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారుగా రెండు సంవత్సరాల క్రితం హడావుడిగా ప్రారంభించిన పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో రాత్రి వేళలో రహదారి చీకటిమయంగా మారింది. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ జాప్యం వల్ల పట్టణ సౌందర్యీకరణ పనులు మూలన పడ్డాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తే రాత్రిపూట ప్రమాదాలు తగ్గుతాయని, పట్టణం సుందరంగా కనిపిస్తుందని ప్రజలు ఆశించారు. కానీ స్తంభాలు నాటి వదిలేసి, వైరింగ్ పనులు పెండింగ్ లో పెట్టడంతో ఆ ఆశలు అడియాసలయ్యాయి. రాత్రి సమయంలో లైటింగ్ లేకపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల కాంతితో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు రాత్రి వేళ బయటకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొంది. పండుగ వేళలో కూడా పట్టణం చీకట్లోనే ఉండటం పట్ల వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ పనులను వేగవంతం చేయాలని, అశ్వారావుపేట ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ ఎప్పుడు వెలుగుతుంది? అనే ప్రశ్నకు అధికారుల నుంచి సమాధానం లేకుండా పోయింది.

# రైతులంతా ఏకమై పొలాలకు బాటలు వేసుకుందాం

రైతు సేవా సంక్షేమ సంఘం పిలుపు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 29 ప్రజా తీర్పు ప్రతినిధి**



నర్సంపేట: వ్యవసాయ పనులు మరింత సులభతరం కావాలంటే ప్రతి రైతు పొలం చివరి వరకు ట్రాక్టర్లు, పంట కోత యంత్రాలు, ఇతర వ్యవసాయ వాహనాలు వెళ్లే విధంగా పొలాల్లో రహదారి మార్గాలు, బాటలు ఏర్పాటు చేసుకోవాలని రైతు సేవా సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆబోతు రాజు యాదవ్ పిలుపునిచ్చారు. పొలాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పొలం చివరి వరకు వాహనాలు వెళ్లే విధంగా బాటలు ఏర్పాటు చేసుకుంటే వ్యవసాయ పనుల్లో సమయం, శ్రమ, ఖర్చు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా పొలాలకు రహదారి సౌకర్యం ఏర్పడటం వల్ల భూముల విలువ కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఇది ఒక రైతుకు సంబంధించిన సమస్య కాదు.. అందరి రైతుల అభివృద్ధికి సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. అందుకే రైతులంతా స్వచ్ఛందంగా, కలిసికట్టుగా ముందుకు వచ్చి పొలాల్లో బాటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒకరి పొలానికి మాత్రమే కాకుండా చివరి పొలం వరకు ప్రతి రైతుకు ఉపయోగపడే విధంగా రహదారి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం కూడా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పొలాలకు రహదారి మార్గాలు కల్పించే చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఆబోతు రాజు యాదవ్ డిమాండ్ చేశారు. పొలానికి బాట ఉంటే వ్యవసాయం సులువు వ్యవసాయం సులువైతే రైతు అభివృద్ధి రహదారి సౌకర్యంతో భూమి విలువ పెరుగుతుంది నర్సంపేట నియోజకవర్గంలోని రైతులంతా ఏకమై పొలాలకు బాటలు ఏర్పాటు చేసుకుంటే రైతు సంక్షేమంలో నర్సంపేట నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు. రైతుల ఐక్యతే మన బలం రైతు అభివృద్ధే మన లక్ష్యం. ఆబోతు రాజు యాదవ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రైతు సేవా సంక్షేమ సంఘం.


## ఎల్పీజీ కొత్త కనెక్షన్లపై కొనసాగుతున్న నిషేధం

కొత్త ఎల్పీజీ కనెక్షన్లపై కేంద్రం విధించిన నిషేధం దేశంలో ఇంకా కొనసాగుతున్నది. పశ్చిమాసియా యుద్ధం క్రమంలో ఈ ఏడాది మార్చి నుంచి చమురు కంపెనీలు 14.2 కేజీల గృహ సంబంధ కొత్త కనెక్షన్ల జారీని తాత్కాలికంగా నిలిపివేశాయి. అయితే ఇప్పటికే కనెక్షన్లు ఉన్న వారికి నిరాఘాటంగా గ్యాస్‌ను సరఫరా చేస్తున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నందున ఎల్పీజీ ఆశించిన స్థాయిలో దిగుమతి కావడం లేదని కేంద్రం పేర్కొన్నది. కొత్త కనెక్షన్లు మంజూరు చేస్తే వినియోగదారులకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు ఎదురు కావచ్చునని, కొత్త కనెక్షన్లపై నిషేధాన్ని కొనసాగిస్తున్నట్టు ఒక ఉన్నతాధికారి తెలిపారు. ఎల్పీజీ సరఫరా సాధారణ స్థితికి చేరుకున్నప్పటికీ పశ్చిమాసియా ఉద్రిక్తతలు అలాగే కొనసాగుతున్నందున భవిష్యత్‌లో సరఫరాలకు ఇబ్బంది ఏర్పడవచ్చునని చెప్పారు.

# మూడు వ్యాపారాలు.. ఒకటే విద్యుత్ మీటర్!!!

- వే బ్రిడ్జి కాటా గణేష్ విగ్రహాల తయారీ కేంద్రానికి
- జామాయిల్ కర్రల తోలు తీసే యంత్రం.. ఒకే మీటర్‌పై విద్యుత్ వినియోగం

**భద్రాద్రి కొత్తగూడెం, సుజాతనగర్ మండలం ఆగస్టు 29 (ప్రజా తీర్పు)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలో విద్యుత్ వినియోగంపై తీవ్ర ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. వే బ్రిడ్జి కాటా, గణేష్ విగ్రహాల తయారీ కేంద్రం, జామాయిల్ కర్రల తోలు తీసే యంత్రం---ఈ మూడు వేర్వేరు వ్యాపార కార్యకలాపాలకు ఒకే విద్యుత్ మీటర్ నుంచి విద్యుత్ వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే మీటర్‌పై మూడు రకాల కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గణేష్ విగ్రహాల తయారీకి ఉపయోగించే విద్యుత్ పరికరాలతో పాటు జామాయిల్ కర్రల తోలు తీసే యంత్రం, ఏ బ్రిడ్జి కాటాకు సంబంధించిన విద్యుత్ వినియోగం కూడా అదే మీటర్‌పై కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మూడు కార్యకలాపాలకు ఒకే మీటర్ వినియోగించేందుకు విద్యుత్ శాఖ అనుమతి ఇచ్చిందా? మంజూరైన విద్యుత్ భారం ఎంత? వాస్తవంగా ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ విషయంపై సంబంధిత లైన్మెన్‌ను ప్రశ్నించగా "అది రెండో కేటగిరీ మీటర్..ఎన్ని అయినా పెట్టుకోవచ్చు" అని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అయితే కేవలం రెండో కేటగిరీ మీటర్ ఉన్నంత మాత్రాన వే బ్రిడ్జి కాటా, గణేష్ విగ్రహాల తయారీ, జమిలి కర్రల తోలు తీసే యంత్రం వంటి మూడు వేర్వేరు వినియోగాలకు ఒకే మీటర్‌ను ఉపయోగించుకోవచ్చా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

విద్యుత్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా అదనపు విద్యుత్ భారం వినియోగించినా, అనుమతి లేని విధంగా విద్యుత్‌ను వేరే వినియోగాలకు మళ్లించినా సంబంధిత నిబంధనల ప్రకారం అదనపు బిల్లు, జరిమానా, ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అందువల్ల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. మూడు వ్యాపారాలు.. ఒకే మీటర్.. అధికారులకు కనిపించడంలేదా? వే బ్రిడ్జి కాటా, గణేష్ విగ్రహాల తయారీ, జమాయిల్ కర్రల తోలు తీసే యంత్రం---మూడు కార్యకలాపాలకు ఒకే విద్యుత్ మీటర్ వినియోగిస్తున్నారనే ఆరోపణలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తనిఖీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు





- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 29**

ప్రజా ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లక్షెట్టిపేట మండల కేంద్రం నుండి అత్యవసర వైద్య సేవల నిమిత్తం వెంటిలేటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సామాజిక ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు, సిబ్బంది, వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అంబులెన్స్ ఏర్పాటు కొరకు కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యం రామచందర్ రావు వాహనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన చర్యలతో మంచిర్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను నిమిత్తం అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆసుపత్రి వైద్యులు, ప్రతిమ ఆసుపత్రి ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 29**




గ్రామీణ ప్రాంతాలలో భూ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజల సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనాలనే ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఒక మంచి చట్టాన్ని తీసుకువచ్చి భూముల విషయంలో వారికి ఎక్కడా ఇబ్బందులు కడగకుండా చూడాలన్నదే తమ ధ్యేయమని చెప్పారు శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా రెవిన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే, గృహ నిర్మాణ శాఖల సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 125 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో భూమి సర్వే నిర్వహించడం జరిగిందని, తదుపరి ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడు సర్వే చేయలేదని అన్నారు. సర్వే చేయని కారణంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, సహచర మంత్రి వర్గ సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యుల ఆలోచనల మేరకు మొదటి విడత రాష్ట్రవ్యాప్తంగా 70 గ్రామాలలో సర్వే చేసేందుకు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని సర్వే నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. అయితే గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వే ఎలా జరుగుతుందో విశ్లేషించడంలో భాగంగా వివిధ జిల్లాలలో ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకోవడం జరుగుతున్నదని, సర్వే సందర్భంగా అలసత్వం వహించిన అధికారుల పై అవసరమైతే చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మొదటి విడుతన రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేయడం జరిగిందని, రెండో విడత రెండున్నర లక్షల ఇండ్లు ఇచ్చామని, అయితే మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లో ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ కి సంబంధించి సమస్యలు భవిష్యత్తులో ఉత్పన్నం కాకుండా ఉండేలా వాటిని సరి చేసేలా ప్రత్యేకించి ఎల్-3 సమస్యలు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాదించామని తెలిపారు. తమ ప్రభుత్వం పేదవాడికి పక్షపాతంగా పనిచేస్తుందని, పేదవాడి అభివృద్ధి కోసం పని చేస్తుందని, పేదవాడికి అండదండగా ఉంటుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల మండలాలలో 70 సంవత్సరాలుగా ఉన్న సీలింగ్ భూమికి సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరిస్తూ శనివారం పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని స్థానికంగా జన్నారెడ్డి వంశపార్యం పద్యం 2300 ఎకరాల పైచిలుకు భూములకు పరిష్కారం చూపించడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఇతర శాసనసభ్యులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



## క్రైమ్ పారామీటర్లలో రామగుండం కమిషనరేట్ పోలీసుల ఉత్తమ ప్రతిభ

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 29**

రాష్ట్రస్థాయిలో క్రైమ్ పారామీటర్ల అమలులో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల పనితీరును సమీక్షించిన అధికారులు, అత్యుత్తమ పనితీరు కనబరిచిన యూనిట్లను గుర్తించారు. ఈ క్రమంలో క్లస్టర్--×లో హైదరాబాద్, క్లస్టర్--××లో రామగుండం, క్లస్టర్--×××లో నల్గొండ, క్లస్టర్--×ఎలో సూర్యాపేట పోలీస్ యూనిట్లు మొదటి స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్‌లకు ఈరోజు డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు.



## జమ్మికుంటలో అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు

**జమ్మికుంట ఆగస్టు 29 ప్రజాతీర్పు**

ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు శనివారం జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ టాకీస్ లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో నాగార్జున జన్మదిన వేడుకలను అభిమానుల సమక్షంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కొలుగూరి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం రమేష్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు, కుమారుడు కింగ్ నాగార్జున విక్రమ్ సినిమాతో పరిచయమై శివా, గీతాంజలి, నిన్నే పెళ్లాడుతా ,అన్నమయ్య, మన్మధుడు, మనం, సోగ్గాడే చిన్నినాయన, వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు తో ప్రేక్షకుల మెప్పు పొందిన వ్యక్తిగా ఇండస్ట్రీలో స్థిర స్థాయిగా నిలిచిపోయారు, ప్రేక్షకులకు అభిమానులకు మంచి మంచి చిత్రాలు అందించి ప్రేక్షకులను అలరించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు డాన్ రమేష్, మండల అధ్యక్షుడు రాజేష్, చందు, శ్రీనివాస్, శ్రీకాంత్, వడ్లూరు సంపత్, వడ్లూరి శశి కుమార్, గుల్లి కుమార్, నాతోపాటు పాల్గొన్నారు.



## సమాజంలో పౌరులందరూ సమానమే

- ఎంపీడీవో రామ్మోహనా చారి

**హుస్నాబాద్ ఆగస్ట్ 29 రవీందర్ ప్రజా తీర్పు**

సమాజంలో పౌరులందరూ సమానమేనని, భేదాభిప్రాయాలు లేకుండా ఉన్నప్పుడే పౌరులు స్వేచ్ఛగా జీవించగలుగుతారని చిగురు మామిడి ఎంపీడీవో రామ్మోహనా చారి అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని రామంచ గ్రామంలో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామ్మోహన చారి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం అనేది పూర్తిగా నిర్మూలించడం, నిషేదించడం జరిగినదన్నారు. సమాజంలో పౌరులు అందరూ సమానమేనని, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో అందరూ కలసి మెలసి జీవించాలని చెప్పారు. పౌరులు అందరూ చట్టాల పట్ల అవగాహన పెంచుకొని తధనుగుణంగా నడుచుకోవాలని, హోటల్ లో రెండు గ్లాసుల విదానంగాని, ఆలయ ప్రవేశ విషయములో గాని వివక్ష చూపవద్దని అలా ఎవరైనా వివక్ష చూపినట్లయితే చట్ట రీత్యా నేరం అని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. ఈ గ్రామములో అందరం సోదర భావముతో కలసి మెలసి జీవిస్తున్నామని తమ మధ్య బేధాభిప్రాయాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఏఈవో ప్రణయ్, స్కూల్ హెడ్ మాస్టర్, ఎస్సీ హాస్టల్ వార్డెన్, ఆశా వర్కర్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలి

- మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ ఆగస్టు 29 రవీందర్ ప్రజాతీర్పు**

మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. శనివారం చిగురు మామిడి మండలంలోని బాధితుల కుటుంబాలను కలిసి వారికి భరోసా కల్పించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రేకొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు తాటికొండ సందీప్ రెడ్డి అమ్మమ్మ మృతిచెందగా కుటుంబ సభ్యులలో పరామర్శించారు. రామంచ గ్రామంలో నర్రా జగదీశ్వర్ రెడ్డి కుటుంబాన్ని, ఇందుర్తి గ్రామంలో గౌరవేని లచ్చవ్వ, పల్ల రాములు సీతారాంపూర్ గ్రామంలో ముసుకుల వెంకటరెడ్డి చిగురుమామిడిలో కోనేటి వెంకవ్వ మృతి చెందగా పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సతీష్ కుమార్ మాట్లాడుతూ... కుటుంబంలో ఒకరిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబాలకు భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

## ముందస్తు వైద్య పరీక్షలతో వ్యాధులను గుర్తించి నయం చేసుకోవచ్చు

- నివా బుపా ఆరోగ్య బీమా సంస్థ సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు

**సిద్దిపేట ఆగస్టు 29 (ప్రజా తీర్పు)**




ముందుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను తొలిదశలోనే గుర్తించి, సరైన చికిత్సతో నయం చేసుకోవచ్చని నివా బుపా సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 31వ తేదీ సోమవారం సిద్దిపేట పట్టణంలోని తమ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామని పేర్కొన్నారు. సిద్దిపేట పట్టణంలోని యాక్సిస్ బ్యాంక్ పైన ఉన్న నివా బుపా ఆరోగ్య బీమా కార్యాలయంలో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో నివా బుపా ఆ సిబ్బంది సామ్యూల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టానుసారంగా ప్రైవేట్ కళాశాల

- విద్యార్థుల భవిష్యత్తుతో చలగటం ఆడుతున్న విస్డం కళాశాల యాజమాన్యం
- విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా తిప్పించుకుంటున్న విస్డం కాలేజీ
- యాజమాన్యం -- విద్యార్థి సంఘాల ధర్న

**జమ్మికుంట ఆగస్టు 29 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణంలోని విస్డం కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టీసీలు (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు) ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యం పలుమార్లు తిప్పించుకుంటోందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం కాలేజీ ముందు విద్యాశాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ తో ధర్నా నిర్వహించారు. విస్డం కళాశాల ఇతర ప్రాంతాలకు అమ్ముకున్న తర్వాత ద్వితీయ సంవత్సరం చదవాల్సిన విద్యార్థుల టీసీలను ఇవ్వాలని కోరుతున్నప్పటికీ, కాలేజీ యాజమాన్యం సరైన సమాధానం ఇవ్వకుండా విద్యార్థులను పదేపదే కాలేజీ చుట్టూ తిప్పించుకుంటుందని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించి, విద్యార్థులందరికీ ఎలాంటి జాప్యం లేకుండా టీసీలను అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశంలో కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని కళాశాల యాజమాన్యంతో మాట్లాడినప్పటికీ రేపు ఉదయం 10 గంటల తర్వాత టిసి లు అప్పగిస్తామని కళాశాల యాజమాన్యం లెటర్ పాడ్ పైన రాసి హామీ ఇచ్చారు అనంతరం విద్యార్థులు ధర్నా విరమించారు రేపు సంబంధిత సర్టిఫికెట్లు ఇవ్వకపోతే విద్యార్థుల మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్ష చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గట్టు సాయిరాం , జవ్వాజి అనిల్ , నలఘుశ హరీష్ యాదవ్ , నరెంగుల శివ , సాయి , రాజు, కౌశిక్ , వినయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పదో తరగతి టాపర్లకు 'పూర్వ విద్యార్థుల' ప్రతిభా పురస్కారాలు

**జమ్మికుంట ఆగస్టు 29 ప్రజాతీర్పు**

ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో, పదో తరగతి టాపర్లకు పూర్వ విద్యార్థులు నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన, శనివారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో, 2025-26 విద్యాసంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ఈ బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా, ప్రథమ స్థానంలో నిలిచిన డొంకటి సాక్షితకు రూ. 5,000, ద్వితీయ స్థానంలో నిలిచిన దొడ్డే రణ వర్ధన్‌కు రూ. 3,000, తృతీయ స్థానంలో నిలిచిన మైస అక్షిత్‌కు రూ. 2,000 చొప్పున నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పింగళి వెంకటరెడ్డి, మార్క విజయ్ ప్రకాష్, డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి, అయిత శ్రీనివాస్, అమృత సురేష్‌లు 2015 సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఈ ప్రతిభా పురస్కారాలను అందిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అయిత శ్రీనివాస్ విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించగా, డాక్టర్ లింగారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు విద్యా అవసరాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్, కృష్ణమూర్తి, సృజన, రాజశ్రీ, దుర్గాప్రసాద్, స్థానిక కౌన్సిలర్ సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేను రిటైర్ అవుతా.. పొడిగించకండి

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ శశిధర్ జగదీశన్ పునర్నియామకం కోసం పరిశీలనలో ఉండకూడదని నిర్ణయించుకున్నారు. అక్టోబర్ 26న తన పదవీకాలం ముగియనుండటంతో పునర్నియామకం కోసం వేచి చూడబోడని బ్యాంక్ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. జగదీశన్ ప్రస్తుత వయస్సు 61 ఏండ్లు, గత మూడు దశాబ్దాలుగా బ్యాంకులో పలు హోదాల్లో పనిచేశారు. ఆయన వెనక్కి తగ్గడంతో నూతన వ్యక్తి కోసం బ్యాంక్ బోర్డు చర్యలను వేగవంతం చేసింది. కార్పొరేట్ ఇండియాలోని అతిపెద్ద విలీనాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట ఆగస్టు 29 (ప్రజా తీర్పు)**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మరియు కింది స్థాయి సిబ్బందికి వరకు సమయపాలన పాటిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. శనివారం మీరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ల్యాబ్ టెక్నిషియన్స్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ లీవ్ లో ఉన్నట్లు తెలపగా లీవ్ లెటర్లు చెక్ చేశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని మెడికల్ పరికరాలు ఎక్కువ మొత్తంలో పెట్టుకోవాలని, గ్రామీణ ప్రాంతాలు కావున సీజనల్ వ్యాధులకు ఇతరత్ర వ్యాధులకు సంబంధించి మెడిసిన్ అన్నియు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి అత్యంత జాగ్రత్తగా, ఓపికగా మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం అందిస్తున్నారని భరోసా కల్పించాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బందికి వరకు సమయపాలన పాటించాలని ఆదేశించారు. పై అధికారి అనుమతి లేనిదే సెలవు తీసుకుంటే జీతంలో కోత తప్పదని హెచ్చరించారు. చర్మ వ్యాధి వలన ఆసుపత్రికి వచ్చిన వృద్ధుని తో మాట్లాడుతూ చర్మవ్యాధులు ఎక్కువ మొత్తంలో మనం తినే ఆహారం, నీటి ద్వారానే వస్తాయని, మంచి ఆహారం తీసుకోవాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని సూచించారు. వృద్ధులకు, దీర్ఘ కాలిక వ్యాధి గ్రస్తులు, మోకాళ్ళ నొప్పులు బాధపడే వారికి ఆయుష్ యునానిలో మంచి వైద్యం ఉందని, ఈ వృద్ధినికి చర్మ వ్యాధికి వైద్యం చెయ్యాలని యునాని డాక్టర్ ను ఆదేశించారు.

# ఆదర్శవంతంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాటక ప్రదర్శన

- సామాజిక సమానత్వం, రాజ్యాంగ స్ఫూర్తిని చాటిచెప్పిన 'సంఘం శరణం గచ్ఛామి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 29**



ఇల్లందు: ఇల్లందు ఏరియాలోని జె.కె. కాలనీ సి.ఇ.ఆర్. క్లబ్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ సహకారంతో హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆశయాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే 'సంఘం శరణం గచ్ఛామి' నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వీసం కృష్ణయ్య, సేవా అధ్యక్షురాలు వి. రమ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం నాటిక ప్రదర్శనను ప్రారంభించారు. అంబేద్కర్ బాల్యం నుంచి విద్యాభ్యాసం వరకు, ఆయన ఎదుర్కొన్న సామాజిక వివక్ష, విద్య ద్వారా సాధించిన ఉన్నత స్థానం, అణగారిన వర్గాల హక్కుల కోసం సాగించిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలక పాత్ర వంటి అంశాలను కళాకారులు నాటిక రూపంలో భావోద్వేగభరితంగా ఆవిష్కరించారు. సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన మహోన్నత కృషిని ప్రేక్షకులకు కళ్లకు కట్టినట్లు చూపించారు. నాటికను వీక్షించిన జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య కళాకారుల ప్రతిభను అభినందించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం, ఆయన ఆశయాలు, సమాజానికి అందించిన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం సాగించిన పోరాటాన్ని కళాకారులు అత్యంత అద్భుతంగా ప్రదర్శించారని ప్రశంసించారు. నాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు రాజ్యాంగ స్ఫూర్తి, సామాజిక సమానత్వం, సామాజిక బాధ్యతలపై ఆలోచింపజేసింది. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, స్థానిక ప్రజల్లో కళా, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. సామాజిక చైతన్య నాటకోత్సవాల్లో భాగంగా 30.08.2026 (ఆదివారం ) కమ్యూనిటీ హాల్ నందు మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే జీవితాలు, ఆశయాలు, సామాజిక సంస్కరణలను ప్రతిబింబించే 'సత్యశోధన' నాటికను ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై నాటక ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ ఎస్ఓ టు జి ఎం రామదాసు, డిజియం పర్సనల్ అజ్మీర తుకారం, డీజీఎం సివిల్ రవికుమార్, దిలీప్ కుమార్, జెకె 5 ఓసి సేఫ్టీ ఆఫీసర్, శివ ప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి సుధాకర్ ఇతర అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలుపాల్గొన్నారు



## శిల్పారామంలో ఘనంగా 'శ్రీకృష్ణ నర్తనం' సాంస్కృతిక ప్రదర్శన

**శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (ప్రజా తీర్పు)**

శిల్పారామంలో శనివారం 'శ్రీకృష్ణ నర్తనం' పేరిట నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగింది. సిరి ఆర్ట్స్ ఇన్‌స్టిట్యూట్ మరియు సత్య కృష్ణ కూచిపూడి కళా నిలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. శ్రీకృష్ణుని జన్మ ఘట్టం నుంచి చెరసాలలో జననం, గోవర్ధనగిరి ఎత్తడం, కంస వధ వరకు పలు పౌరాణిక ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు అభినయించారు. చిన్నారుల హావభావాలు, అభినయం ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన బాల కళాకారులను రష్యన్ కల్చరల్ సెంటర్ డైరెక్టర్ అలెగ్జా దంపతులు మరియు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ తంగిరాల పురుషోత్తం ఘనంగా సత్కరించారు. చిన్నారుల కళా ప్రతిభను, వారిని తీర్చిదిద్దిన గురువుల కృషిని వారు కొనియాడారు. శిల్పారామానికి విచ్చేసిన పర్యాటకులు, కళాభిమానులు ఈ ప్రదర్శనను తిలకించి చిన్నారుల ప్రతిభను ప్రశంసించారు.



## మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ లేబర్ సెల్ కన్వీనర్‌గా దాసరి మహేష్ యాదవ్ నియామకం

- పార్టీ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానన్న మహేష్ యాదవ్

**బోడుప్పల్, ఆగస్టు 29 (ప్రజాతీర్పు):**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లేబర్ సెల్ ఆధ్వర్యంలో మేడ్చల్ రూరల్ జిల్లా లేబర్ సెల్ కన్వీనర్‌గా దాసరి మహేష్ యాదవ్‌ను నియమించారు. రాష్ట్ర లేబర్ సెల్ కన్వీనర్ అందే శ్రీనివాస్ చేతుల మీదుగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాసరి మహేష్ యాదవ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను శక్తివంచన లేకుండా, క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొనె శ్రీనివాస్, రాష్ట్ర సీనియర్ నాయకులు ఏనుగు లక్ష్మయ్య, ఎండోమెంట్ కన్వీనర్ ఆదిమూలం కరుణాకర్ హాజరయ్యారు. అలాగే డివిజన్ అధ్యక్షులు తలారి రవి యాదవ్, సీనియర్ నాయకులు వేమునూరు మురలీధర్, ఎస్‌ఎం ప్రగతి, భానుకుంట వేణుగోపాల్, గొల్లపూడి శ్రీనివాస్, తూప్పత్ ఆనంద్, లీలావతి, ఆదిమూలం రమాదేవి, రాజా కుమారి, బొడ్డు సంధ్య, కాంత రెడ్డి, బజ్జూరి శ్రీనివాస్, చంచల శివకుమార్, ఆర్. వేణుగోపాల్, బీజేవైఎం జనరల్ సెక్రటరీ ధర్మపురి అరవింద్, నరేందర్ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మాసాయిపేట మండల కేంద్రంలో నేటి నుండి శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి మాత అమ్మవారి జాతర

- భారీ ఎత్తున హాజరుకానున్న మండలం చుట్టుపక్కల ఉన్న ప్రజలు, రాజకీయ, నాయకులువివిధ ప్రముఖులు.

**(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) ఆగస్టు 29**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట మండల కేంద్రంలో ఆదివారం నుండి శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి మాత దేవాలయం వద్ద జరిగే వేడుకలకు మండల చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి గ్రామ ప్రజలు మరియు నాయకులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రజలు పాల్గొని ఉన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి మా అంకాలమ్మ దేవాలయం వద్ద భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ నిర్వాహకులు తెలిపారు ఉచిత మంచినీటి సదుపాయం, క్యూలైన్లు, వృద్ధులకు ప్రత్యేక లైను, గుడి చుట్టూ విద్యుత్ అలంకరణ, లాంటి అనేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

### మూడు రోజుల కార్యాచరణ ప్రకటన

మొదటిరోజు ఆదివారం బోనాలు ఊరేగింపు, ఒడిబియ్యం, ఉదయం నుండి అభిషేకాలు, రాత్రి సమయంలో తొట్టెల ఊరేగింపు. రెండవ రోజు గౌరవంగాలు, పోతురాజుల విన్యాసం, పచ్చి కుండ పై భవిష్యవాణి కార్యక్రమం. మూడవ రోజు సోమవారం పెద్ద చెరువు కట్టపై వెలసిన కట్ట మైసమ్మ అక్కడ కూడా బోనం పోతురాజుల విన్యాసాలు ఉంటాయని తెలిపారు.

### ప్రతిష్ట బందోబస్తు

శ్రీశ్రీ ఉజ్జయిని మహంకాలమ్మ జాతరకి భారీ సంఖ్యలో జనాలు మండల చుట్టుపక్కల ప్రాంతం నుండి భారీ సంఖ్యలో వస్తుండడం మరియు వివిధ పార్టీ మండల స్థాయి నాయకులు, ప్రముఖులు వస్తుండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మతిస్థిమితం లేక చెందోలి వాసి ఆత్మహత్య.

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 29**



గొల్లపెల్లి మండలం చెందోలీ గ్రామానికి చెందిన జూట పోచయ్య (55) గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. గత కొన్ని రోజుల నుండి మానసిక పరిస్థితి బాగలేక తనలో తానే మాట్లాడుకుంటూ పిచ్చి పిచ్చి గా ప్రవర్తిస్తూ ఉండేవాడు. అదే సమయంలో మానసిక ఒత్తిడికి గురై జీవితం పై విరక్తి చెంది శనివారం రోజునా ఇంట్లో ఎవరు లేని సమయం లో ఇంట్లో గల దూలం కి చీర తో ఉరి వేసుకొని మృతి చెందినట్లు మృతుడి కొడుకు నరేష్ గొల్లపెల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా కోతి అడ్డు రావడంతోఇద్దరికి తీవ్ర గాయాలు

**(పొనకంటి ఉపేందర్ రావు, (ప్రజా తీర్పు) ఆగస్టు 29**





టేకులపల్లి :నుండి తుమ్మచిలక గ్రామానికి వెళ్తున్న ఆటోకి కోతి అడ్డురావడంతో వాహనం బోల్తా పడి ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఘటనశనివారంచోటుచేసుకుంది. బాధితులవివరాలప్రకారం... టేకులపల్లికి చెందిన చీమల మురళి (35),పాయం రాధ (30)లు ఆటోలో తుమ్మచిలక గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో దాసు తండా ప్రాంతం దాటిన తర్వాత ఒక్కసారిగా రోడ్డుపైకి కోతి అడ్డురావడంతో ఆటో అనియంత్రితమై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చీమల మురళి తలకు,కుడి చేతికి తీవ్ర గాయాలవ్వగా,రాధ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే టేకులపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని,గాయపడిన వారికి ఘటనా స్థలంలోనే అత్యవసర ప్రాథమికచికిత్సఅందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం వారినిఆసుపత్రికితరలించారు. సమయానుకూలంగా స్పందించి క్షతగాత్రులను కాపాడిన 108 ఈఎంటీ,పైలట్‌ల సేవలను స్థానికులు కొనియాడారు.

## ప్రెస్ నోట్ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న లారీని పోలీసులు పట్టివేత

**(చింతలపల్లి వేణు రెడ్డి, ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల బోయిన్పల్లి ) ఆగస్టు 29**



జిల్లాతేదీ 29 ఉదయం 10 గంటలకు గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు వెంకట్రావుపల్లి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా, బావుపేట నుండి వెంకట్రావుపల్లి గ్రామానికి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న లారీని అశోక్ లేలాండ్ లారీ నెం. యూ-04-ఖూ-6058 ను పట్టుకున్నారు. లారీ డ్రైవర్ బోదాసు సమ్మయ్యను విచారించగా, లారీ యజమాని దండ్ల మల్లేష్ సూచనల మేరకు మట్టిని తరలిస్తున్నట్లు తెలిపాడు. తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం లారీని బోయినపల్లి ఎంఆర్వో మరియు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ముందు హాజరుపరచడం జరిగింది. అని బోయినపల్లి ఎస్సై ఎన్ రమాకాంత్ గారు తెలిపారు




## బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**కొత్తగూడెం, ఆగస్టు 29 (ప్రజా తీర్పు)**

బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని కూలీ లైన్ జెడ్పీ హైస్కూల్‌లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన నల్సా ఆశ న్యాయ సహాయ యూనిట్ ప్యానల్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, షాజహాన్ పర్వీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, విద్యకు దూరమవడంతో పాటు శారీరక, మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గాజుల రామమూర్తి వివరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. షాజహాన్ పర్వీన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలు, న్యాయ సహాయ సేవల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమని న్యాయవాదులు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, పెసరమిల్లి నాగేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్ షానాజ్ బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలు, ఉపాధ్యాయులు దేవీలాల్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## లలితా జ్యూవెల్లరీ విస్తరణ

ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ లలితా జ్యూవెల్లరీ విస్తరణ బాట పట్టింది. ఇటీవల ఐపీవోకి వచ్చిన సంస్థ..తన వ్యాపారాన్ని శరవేగంగా విస్తరిస్తున్నది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో 60కి పైగా షోరూమ్‌లను నిర్వహిస్తుండగా, భవిష్యత్తులో మరో 110కి పైగా నూతన షోరూమ్‌లను ఏర్పాటు చేయబోతున్నట్టు కంపెనీ చైర్మన్, ఎండీ ఎం కిరణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం కంపెనీకి తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో షోరూమ్‌లను నిర్వహిస్తుండగా, భవిష్యత్తులో ఉత్తర భారతంలో కూడా ప్రవేశించడానికి కసరత్తు చేస్తున్నట్టు ప్రకటించారు.

# దేశంలో మరిన్ని జీసీసీలు




దేశంలో మరిన్ని జీసీసీలు దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్నాయి. విదేశీ బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) సంస్థలు ఇందుకు అమితాసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలోనే కార్యాలయ స్థలాలకు భారీగా డిమాండ్ నెలకొంటున్నది. ఈ ఏడాది జనవరి-జూన్‌లో హైదరాబాద్ సహా దేశంలోని 8 ప్రధాన నగరాల్లో స్థూలంగా ఆఫీస్ స్పేస్ లీజింగ్ రికార్డు స్థాయిలో 7.32 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. ముందుకొస్తున్న విదేశీ బీఎఫ్ఎస్ఐ సంస్థలు: నైట్ ఫ్రాంక్

దేశంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్నాయి. విదేశీ బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) సంస్థలు ఇందుకు అమితాసక్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలోనే కార్యాలయ స్థలాలకు భారీగా డిమాండ్ నెలకొంటున్నది. ఈ ఏడాది జనవరి-జూన్‌లో హైదరాబాద్ సహా దేశంలోని 8 ప్రధాన నగరాల్లో స్థూలంగా ఆఫీస్ స్పేస్ లీజింగ్ రికార్డు స్థాయిలో 7.32 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. ఈ మేరకు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ తాజాగా వెల్లడించింది. నిరుడుతో పోల్చితే ఇది 70 శాతం అధికం కావడం గమనార్హం. గత ఏడాది తొలి 6 నెలల్లో జీసీసీల కోసం 4.31 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ మాత్రమే లీజింగ్ జరిగింది. అయితే ఆసక్తికరంగా విదేశీ ఐటీ, ఐటీ అనుబంధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న జీసీసీలు పడిపోతున్నాయి. ఈ ఏడాది ప్రథమార్ధంలో 4.13 మిలియన్ చదరపు అడుగుల లీజింగ్‌కే పరిమితమయ్యాయి. గత ఏడాది ఇదే వ్యవధిలో జీసీసీల ఏర్పాటు కోసం 5.71 మిలియన్ చదరపు అడుగులను ఆయా కంపెనీలు లీజుకు తీసుకున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా గుర్తుచేసింది. అంతేగాక గ్లోబల్ తయారీ రంగ కంపెనీలూ జీసీసీల ఏర్పాటుకు ఆఫీస్ స్పేస్ లీజింగ్‌ను ఈసారి 4.05 మిలియన్ చదరపు అడుగులకు తగ్గించేశాయి. నిరుడు జనవరి-జూన్‌లో 4.67 మిలియన్ చదరపు అడుగులను అద్దెకు తీసుకున్నాయని వివరించింది. హైదరాబాద్, ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, పుణె, చెన్నై, అహ్మదాబాద్, కోల్‌కతా నగరాల్లో జీసీసీల కోసం జరుగుతున్న ఆఫీస్ స్పేస్ లీజింగ్‌పై నైట్ ఫ్రాంక్ అధ్యయనం చేసింది.

# ఆసియా సవాల్‌కు సై

**ఆసియా సవాల్‌కు సై టీ20 వరల్డ్‌కప్‌లో నిరాశ పరిచిన భారత మహిళల జట్టు తమకు అచ్చొచ్చిన ఆసియా కప్‌లో మరో ట్రోఫీ వేటకు సిద్ధమైంది. మెగా టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచిన భారత్ ఆదివారం దుబాయ్ వేదికగా థాయ్‌లాండ్‌తో జరిగే గ్రూప్-ఏ మ్యాచ్‌తో తమ పోరును ప్రారంభించనుంది. గత దశాబ్దకాలంలో టీ20 ఫార్మాట్ ఆసియా కప్‌ను శాసించిన జట్టుగా ఘన చరిత్ర ఉన్నప్పటికీ ప్రస్తుత ఫామ్, నిలకడలేమి రూపంలో భారత్‌ను పలు ప్రశ్నలు వేధిస్తున్నాయి.**



### నేడు థాయ్‌లాండ్‌తో భారత్ తొలి పోరు

### రా. 8 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో

దుబాయ్: టీ20 వరల్డ్‌కప్‌లో నిరాశ పరిచిన భారత మహిళల జట్టు తమకు అచ్చొచ్చిన ఆసియా కప్‌లో మరో ట్రోఫీ వేటకు సిద్ధమైంది. మెగా టోర్నీలో అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచిన భారత్ ఆదివారం దుబాయ్ వేదికగా థాయ్‌లాండ్‌తో జరిగే గ్రూప్-ఏ మ్యాచ్‌తో తమ పోరును ప్రారంభించనుంది. గత దశాబ్దకాలంలో టీ20 ఫార్మాట్ ఆసియా కప్‌ను శాసించిన జట్టుగా ఘన చరిత్ర ఉన్నప్పటికీ ప్రస్తుత ఫామ్, నిలకడలేమి రూపంలో భారత్‌ను పలు ప్రశ్నలు వేధిస్తున్నాయి. ఎందుకంటే ఈ ఏడాది ఆడిన 16 టీ20 మ్యాచ్‌ల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం 9 మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. ఇటీవలి టీ20 ప్రపంచకప్‌లోనూ ఓడి గ్రూప్ దశలోనే నిష్క్రమించడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ముఖ్యంగా కెప్టెన్ హర్మన్ ఫామ్, జట్టులో ఆమె భవిష్యత్తుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో పోరాడినప్పటికీ, హర్మన్ బ్యాటింగ్‌లో నిలకడలేమి ఆందోళన కలిగిస్తోంది. బ్యాటింగ్ విభాగంలో ఓపెనర్లు స్మృతి మంధాన, షఫాలీ వర్మ ధాటిగా ఆడుతుండటం జట్టుకు ప్లస్ పాయింట్. అయితే, వికెట్ పడిన తర్వాత ఇన్నింగ్స్ వేగాన్ని కొనసాగించడంలో మిడిలార్డర్ బ్యాటర్లు తరచూ విఫలమవుతున్నారు. నమ్మకమైన బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ గాయం కారణంగా ఈ టోర్నీతో పాటు రాబోయే ఆసియా గేమ్స్‌కు కూడా దూరం కావడం పెద్ద లోటు. ఆమె స్థానంలో జట్టులోకి వచ్చిన ప్రతీకా రావల్ మిడిలార్డర్ లోటును ఎంతవరకు భర్తీ చేస్తుందో చూడాలి. గత టోర్నీల్లో కీలక సమయంలో క్యాచులు నేలపాలు చేయడం భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది. ఈసారి ఫీల్డింగ్ లోపాలను సరిదిద్దుకోవడంపై జట్టు యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. ఇక బౌలింగ్ విభాగం విషయానికొస్తే.. అనుభవజ్ఞురాలైన ఆల్‌రౌండర్ దీప్తి శర్మ స్పిన్ విభాగానికి నాయకత్వం వహిస్తుండగా, టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లతో చెలరేగిన శ్రీ చరణికి రాధా యాదవ్, ప్రేమ రావత్ ఆమెకు జతకలిశారు. పేస్ బాధ్యతలను రేణుకా సింగ్ ఠాకూర్, క్రాంతి గౌడ్ అరుంధతి రెడ్డి, నందని శర్మ పంచుకోనున్నారు.



## కండ్లన్నీ కార్లోస్‌పైనే.. నేటి నుంచే యూఎస్ ఓపెన్

ఈ ఏడాది ఆఖరి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ యూఎస్ ఓపెన్ పోరుకు తెరలేచింది. ఆదివారం మొదలయ్యే ఈ మెగా టోర్నీలో సత్తా చాటేందుకు మేటి ఆటగాళ్లంతా సిద్ధమయ్యారు. వరల్డ్ నంబర్ వన్ యానిక్ సినర్ మోకాలి గాయం తగ్గకపోవడంతో టోర్నీ నుంచి తప్పుకోగా, డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్) నాలుగు నెలల సుదీర్ఘ గాయం విరామం తర్వాత ఈ టోర్నీతోనే రీఎంట్రీ ఇస్తున్నాడు. దాంతో అందరి దృష్టి అతనిపై ఉండనుంది. ఈ ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచినప్పటికీ, గత నాలుగు నెలలుగా మ్యాచ్ ప్రాక్టీస్ లేకపోవడం అతనికి పెద్ద సవాలుగా మారనుంది. మరోవైపు 24 గ్రాండ్‌స్లామ్స్ విన్నర్, 39 ఏండ్ల నొవాక్ జొకోవిచ్ (సెర్బియా) వయసు ప్రభావంతో పాటు సిన్సినాటిలో వేడిని తట్టుకోలేక తొలి రౌండ్‌లోనే ఓడాడు. సినర్ గైర్హాజరీ, అల్కరాజ్, జొకో పూర్తి స్థాయిలో సిద్ధంగా లేకపోవడంతో ఫ్రెంచ్ ఓపెన్ విజేత అలెగ్జాండర్ జ్వెరెవ్ టాప్ సీడ్‌గా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుండగా.. సిన్సినాటి టైటిల్ గెలిచిన ఆర్థర్ ఫిల్స్, మాజీ చాంపియన్ మెద్వెదెవ్, డి మినార్ కూడా ట్రోఫీ వేటలో ముందంజలో ఉన్నారు. మహిళల విభాగంలో యూఎస్ ఓపెన్ హ్యాట్రిక్ టైటిల్‌పై కన్నేసిన బెలారస్ స్టార్, వరల్డ్ నంబర్ వన్ అరీనా సబలెంక తీవ్ర ఒత్తిడిలో ఉంది. వింబుల్డన్ నాలుగో రౌండ్‌లోనే నిష్క్రమించిన ఆమె, ఆ తర్వాత ఆడిన రెండు హార్డ్ కోర్ట్ టోర్నీల్లోనూ ఆరంభ రౌండ్లలోనే వెనుదిరిగింది. ఈ వరస వైఫల్యాల వల్ల ఆమె టాప్ ర్యాంక్ ప్రమాదంలో పడింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంప్ రిబకినా, ప్రపంచ మూడో ర్యాంకర్ పెగులా, కోకో గాఫ్ అగ్రస్థానంతో పాటు ట్రోఫీకి గురిపెట్టారు.



## పట్టు బిగించిన ఇంగ్లండ్

పాకిస్థాన్‌తో రెండో టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్ పట్టు బిగించింది. పాక్ బౌలర్లు పుంజుకున్నా.. భారీ లక్ష్యాన్ని నిర్దేశించే దిశగా ముందుకెళ్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 81/3తో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లిష్ టీమ్ వర్షం కారణంగా ఆట నిలిచిపోయిన సమయానికి 177/7 స్కోరు చేసింది. డాన్ లారెన్స్ (50 బ్యాటింగ్), హ్యారీ బ్రూక్ (34) రాణించారు. పాక్ బౌలర్లలో మహ్మద్ అబ్బాస్ 4, మహ్మద్ అలీ 3 వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్ లీడ్ కలుపుకొని ఇంగ్లండ్ ప్రస్తుతానికి 357 పరుగుల ఆధిక్యంలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 110 రన్స్‌కే కుప్పకూలింది.

## ఆసియా గేమ్స్‌కు నీరజ్ దూరం

ప్రతిష్టాత్మక ఆసియా గేమ్స్‌లో పతక వేట సాగించాలనుకున్న భారత అథ్లెటిక్స్ బృందానికి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. భారీ అంచనాలు పెట్టుకున్న జావెలిన్ స్టార్, ఒలింపిక్ చాంపియన్ నీరజ్ చోప్రా గాయం కారణంగా వచ్చే నెల జపాన్‌లో జరిగే మెగా గేమ్స్‌కు దూరమయ్యాడు. శిక్షణ సమయంలో కాలి మడమ లిగమెంట్ తీవ్రంగా దెబ్బతినడంతో ఆసియాడ్‌తో పాటు మిగిలిన సీజన్ మొత్తానికి అతడు స్వస్తి చెప్పాల్సి వచ్చింది. ఇటీవల జరిగిన లాసాన్ డైమండః లీగ్ మీట్‌లో ఈ సీజన్ అత్యుత్తమ ప్రదర్శనతో తిరిగి పాత రిథమ్ అందుకున్న నీరజ్ ఆ తర్వాత ప్రాక్టీస్ చేస్తుండగా గాయపడ్డాడు. వైద్యుల సలహా, తన కోచింగ్ బృందంతో చర్చించిన అనంతరం ఈ సీజన్‌లోని మిగిలిన పోటీల నుంచి తప్పుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా చోప్రా వెల్లడించాడు. సెప్టెంబర్ 5న బ్రస్సెల్స్‌లో జరగనున్న డైమండ్ లీగ్ ఫైనల్స్‌కు అర్హత సాధించినప్పటికీ, ఈ గాయం వల్ల ఆ టోర్నీలోనూ పాల్గొనలేకపోతున్నాడు.



**అతడు నాకు ప్రపోజ్ చేశాడు.. నేను వెంటనే ఓకే అన్నాను.. లవ్ స్టోరీ బయటపెట్టిన అనుష్క శెట్టి..**

టాలీవుడ్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ పంచుకున్న ఒక సంఘటన అభిమానుల దృష్టిని ఆకర్షించింది. అతి తక్కువ సమయంలోనే స్టార్ నటిగా ఎదిగింది. ముఖ్యంగా బాహుబలి సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో పాపులారిటీని సొంతం చేసుకుంది.

అతడు నాకు ప్రపోజ్ చేశాడు.. నేను వెంటనే ఓకే అన్నాను.. లవ్ స్టోరీ బయటపెట్టిన అనుష్క శెట్టి.. దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనదైన నటన, గ్లామర్ , లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ అనుష్క శెట్టి. 'అరుంధతి', 'బాహుబలి', 'రుద్రమదేవి', 'భాగమతి' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ స్వీటీ, తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ చాలా గోప్యంగా ఉంచుతారు. అయితే, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆమె పంచుకున్న తన చిన్ననాటి తొలి ప్రేమ జ్ఞాపకం నెట్టింట వైరల్‌గా మారింది. తన మొదటి ప్రేమ అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ అనుష్క ఒక ఆసక్తికరమైన విషయాన్ని చెప్పారు. ఆమె 6వ తరగతి చదువుతున్న సమయంలో ఒక అబ్బాయి వచ్చి ఆమెకు నేరుగా "ఐ లవ్ యు" అని చెప్పాడట.

## తెలుగులో 'బెత్లెహెం కుడుంబ యూనిట్'

నివిన్ పౌలీ, మమితాబైజు జంటగా నటించిన మలయాళ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెం కుడుంబ యూనిట్' ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని సాధించింది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సెప్టెంబర్ 4న తెలుగులో విడుదల చేయబోతున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేశారు. ఊరిలో క్యాటరింగ్ బిజినెస్ చేసే ఓ యువకుడు, విదేశాల్లో చదువు పూర్తి చేసుకొని సొంతూరికి వచ్చిన ఓ అమ్మాయి మధ్య ప్రేమకథ ఇది. వినోదం, కుటుంబ బంధాలు, పల్లెటూరి నేపథ్యంతో సాగే ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ ఇదని, తెలుగు ప్రేక్షకుల్ని కూడా మెప్పిస్తుందనే నమ్మకం ఉందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: విష్ణు విజయ్, దర్శకత్వం: గిరీష్ ఏడీ.





## అభిమానుల ఆధ్వర్యంలో అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు

- 'కింగ్ 100' గ్లింప్స్‌కు విశేష స్పందన.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతానికి అభిమానుల ప్రశంసలు

**కోరుట్ల ఆగస్టు 29 (ప్రజాతీర్పు)**

అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత, ప్రముఖ నటుడు, యువసామ్రాట్ కింగ్ అక్కినేని నాగార్జున జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని వీఎల్ఎస్ శ్రీరామ థియేటర్‌లో, జగిత్యాల జిల్లా అక్కినేని నాగార్జున అభిమానులు జిల్లా అధ్యక్షుడు సిరికొండ రవి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి, మీడియా మాధ్యమం ద్వారా యువసామ్రాట్ అక్కినేని నాగార్జునకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జున మరిన్ని వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ, సినీ రంగంలో మరెన్నో విజయాలు సాధించాలని అభిమానులు ఆకాంక్షించారు. అలాగే ఆయన రాబోయే ప్రతిష్టాత్మక చిత్రం 'కింగ్ 100' ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా నేడు విడుదలైన 'కింగ్ 100' గ్లింప్స్ అద్భుతంగా ఉందని అభిమానులు పేర్కొన్నారు. చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అందించిన సంగీతం ఎంతో ఆకట్టుకుందని ప్రశంసిస్తూ, ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కింగ్ అక్కినేని నాగార్జున అభిమానులు తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, బిజ్జారపు ప్రవీణ్ కుమార్, డి. రాజ్‌కుమార్, శివ సాగర్, నల్ల సురేష్, సట్ల సురేష్, మహేష్, నాగరాజు, టి. రాజ్‌కుమార్, రంజీత్ అలీ, ప్రేమ్‌కుమార్, గౌతమ్‌కుమార్, రాజేష్, రితికేశ్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 29 (ప్రజా తీర్పు)**

సామాజిక, కుల, మత, లింగ వివక్షతలతో పాటు ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం మరో పోరాటాన్ని నిర్మిద్దామని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనుబంధ సంఘాల ఉద్యమ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కొత్తగూడెం టౌన్ కమిటీ ఎన్నికను సీనియర్ నాయకుడు దాసరి సారధి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ములకలపల్లి రవి మాదిగ హాజరై నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఎస్సీ వర్గీకరణ అనంతరం మాదిగలు తమ సామాజిక, ఆర్థిక స్థితిగతులను మార్చుకోవడంతో పాటు జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాధికారంలో వాటా సాధించేందుకు నూతన కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు రవి మాదిగ తెలిపారు. కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడిగా తొత్తరముడి ఈశ్వర్ మాదిగ, అధికార ప్రతినిధిగా దాసరి చక్రధర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బోరాగాల కార్తీక్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా గోరే ఫణేందర్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా దాసరి లోకేష్ మాదిగ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో దాసరి శ్రీను మాదిగ, 50వ డివిజన్ కార్పొరేటర్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు రాకేష్, మనోజ్, శత్రువు, శ్రీను, యశ్వంత్, సాయి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో కరువైన అధికారుల పర్యవేక్షణ

- అసలైన పేదవాడికి దక్కని ఇందిరమ్మ ఇల్లు
- ఇంటి పై భాగం కూలడంతో తప్పిన ప్రాణాపాయం

**హుస్నాబాద్ ఆగస్టు 29 రవీందర్ ప్రజా తీర్పు**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళు పథకం పేదవాడికి దూరమైంది. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి అసలైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో విఫలం అవుతున్నారు అనడానికి తార్కాణం చిగురుమామిడి మండలంలో కూలిపోయిన ఇల్లే నిదర్శనం. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని రామయ్య పాత ఇల్లు శిథిలావస్థలో ఉంది. శనివారం హఠాత్తుగా పైకప్పు భాగం కూలడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. బోయిని రామయ్య ఉదయం దాదాపు 5 గంటలకు నిద్ర లేచి బయటకు వెళ్లే సమయంలో తన ఇంటి పైకప్పు భాగం ప్రమాదవశత్తు కూలిపోయిందని ఆ శబ్దానికి ఒక్కసారిగా నిద్రలో నుంచి మేల్కొని కుటుంబ సభ్యులు లేచి చూసేసరికి తమ పక్కనే ఇంటి పైకప్పు భాగం కూలి పడడంతో భయభ్రాంతులకు గురై ఉలిక్కిపడ్డామని ఆ సమయంలో ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఇంటి లోపల నుండి పరుగు పరుగున బయటికి పరిగెత్తామన్నారు. ఎన్నో ఏళ్ల నుండి మట్టి గోడలు కుమ్మరి పెంక, పాలిథిన్ కవర్లతో కప్పబడి తమ ఇల్లు శిథిలావస్థలో ఉందని ప్రతి వర్షాకాలం సీజన్లో గోడలు తడుస్తూ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో తాము న్నామన్నారు. గతంలో అధికారులకు సమాచారం అందించినా ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు దరఖాస్తు చేసుకున్నా కానీ తమకు ఇల్లు మంజూరు చేయలేదని బాధితుడు రామయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. రెవెన్యూ అధికారులకు, గ్రామ సర్పంచ్ కు సమాచారం అందించగా జిపిఓ శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకొని కూలిపోయిన ఇల్లును పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు ప్రస్తుతం ఇల్లు పై కప్పు కూలడంతో నిరాశ్రయులుగా ఉన్న తమకు ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020